# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 16, మే 2025 16 పేజీలు








## పుష్కరాలలో పుణ్య స్నానం ఎంతో

# సరస్వతీ.. నమోస్తుతే:

# పుణ్యం..

- మారుమోగిన కాళేశ్వర త్రివేణి సంగమం
- లాంఛనంగా ప్రారంభమైన సరస్వతి పుష్కరాలు
- ప్రత్యేక పూజలు నిర్వహించిన పీఠాధిపతులు
- పుష్కర స్నానానికి తరలి వచ్చిన భక్తజనులు
- చదువుల తల్లి సరస్వతి మాతా ఆశీస్సులు పొందాలి
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు



కాళేశ్వరం, మే 15, ప్రభాతవార్త : కాళేశ్వరం త్రివేణి సంగమం వేద మంత్రోచ్ఛారణలతో మారు మ్రోగింది. దక్షిణాది రాష్ట్రాల్లోనే ఏకైక క్షేత్రం అంతర్వాహినిగా ప్రవహిస్తున్న సరస్వతి సంగమంలో ఉదయం 5.44 నిమిషాలకు పుష్కరాలు లాంఛనంగా ప్రారంభం అయ్యాయి. గురువారం వేకువ జామునే త్రివేణి సంగమ తీరాన సరస్వతి నదికి పుష్కరుడిని ఆహ్వానించే కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు.

2 లో..

- మంత్రులతో కలిసి సిఎం రేవంత్ పుష్కర స్నానం
- ఇలాంటి గొప్ప కార్యక్రమం నిర్వహించడం అదృష్టం
- నియోజకవర్గ అభివృద్ధికి నిధులు విడుదల చేస్తాం..
- సరస్వతి ఘాట్ ప్రజలకు అంకితం..
- నవరత్నమాల హారతి దర్శనంలో పాల్గొన్న సీఎం



కాళేశ్వరం, మే 15, ప్రభాతవార్త : పుష్కరాలలో పుణ్య స్నానం చేస్తే పుణ్యం లభిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం సరస్వతి పుష్కరాలకు 4.12 నిమిషాలకు కాళేశ్వరం విచ్చేసిన ముఖ్యమంత్రి ంవంత్ రెడ్డి భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన టెంట్ సిటీని పరిశీలించారు. అనతరం 17 అడుగుల ఏక శిలా సరస్వతి మాతా విగ్రహాన్ని ఆవిష్కరించారు. సరస్వతి ఘాట్‌ను ప్రజలకు అంకితం చేశారు. పుష్కర స్నానం ఆచరించి కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని, పాడ సరస్వతి మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## సీఎంఆర్ ధాన్యం

# మాయం



- ట్రక్ షీట్‌లో 729 బస్తాలు లోడ్ చేశామంటున్నా హమాలీలు 50 బస్తాలు ఏమయ్యాయి?తప్పు సెంటర్ నిర్వాహకులదా?
- లారీ డ్రైవర్ దా? రైస్ మిల్లర్ యజమానిదా?
- సెంటర్‌ను సందర్శించిన సివిల్ సప్లై డిఎం రాంపతి
- రైతులకు న్యాయం జరిగేలా చూస్తా : డిఆర్డిఏ పిడి సంపత్

ములుగు మండలం సర్వాపురం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు సంబంధించిన 50 బస్తాల ధాన్యం మాయమైనట్లు తెలిసింది. 9 మంది రైతులకు సంబంధించిన కూనవరం సన్నధాన్యాన్ని 729 బస్తాలు లోడింగ్ చేసినట్లు హమాలీ మేస్త్రి మూడే మల్లయ్య హమాలీలు గైకాడిసార స్వామి తెలిపారు. 50 బస్తాలు తక్కువ వచ్చాయని మిల్లరు సమాచారం ఇవ్వడంతో రైతులతో పాటు హమాలీలు, సెంటర్ నిర్వాహకులు ఆందోళన చెందారు. ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం మిస్సింగ్ అయిందని తెలవడంతో రైతులు సెంటర్ నిర్వాహకుల పైన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

2 లో..

ములుగు, మే 15, ప్రభాతవార్త :

# పుష్కరాలలో పుణ్య స్నానం ఎంతో పుణ్యం

ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నా హయంలో ఇలాంటి గొప్ప కార్యక్రమం నిర్వహించడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. రాష్ట్రంలో అయినా నదులను పూజించడం మన సంస్కృతి, సంప్రదాయమని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని కోరడం జరిగిందని, మంథని నియోజకవ ర్గానికి పెద్ద చరిత్ర ఉన్నదని తెలిపారు. దేశ ఆర్థికాభివృద్ధికి ఆద్యుడు పివి నరసింహారావు మంథని వాసి అన్నారు. ప్రపంచంలో మన దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేసిన పీవీ నరసింహారావు మంథని బిడ్డ, తదుపరి శ్రీపాదరావు ప్రాతినిధ్యం వహించారని అన్నారు. శ్రీపాదరావు సభను ఎంతో హుందాగా నడిపించారని తెలిపారు. రాష్ట్రంలో లక్షల కోట్లు విదేశీ, స్వదేశీ పెట్టు బడులను పెట్టించడం, ప్రైవేట్ రంగంలో వేల కోట్లు పెట్టు బడులను తేవడం రాష్ట్రం అభివృద్ధిలో శ్రీధర్ బాబు కృషి చాలా గొప్పదని అన్నారు. మంథని నియోజక వర్గ అభివృద్ధికి నిరంతరం కష్ట పడే శ్రీధర్‌బాబును ప్రజలే కాపాడు కోవాలన్నారు. ఆయన సేవలు రాష్ట్రం యావత్తు అవసరమని, ఆయన నియోజకవర్గ అభివృద్ధికి తక్కువ సమయం కేటాయింపు చేసి రాష్ట్ర అభివృద్ధికి ఎక్కువ సమయం కేటాయించాలని తెలిపారు. శ్రీధర్ బాబు రోజుకు 18 గంటలు పని చేస్తున్నారని కొనియాడారు. కాళేశ్వరం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ చేయాలని మంత్రి కోరారని, కాని100 కోట్లు కావాలని అడిగారని నేను 200కోట్లు ఇస్తానని ప్రముఖ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోనే కాళేశ్వరాన్ని గొప్పగా అభివృద్ధి చేయడానికి వంద కాదు, రెండు వందల కోట్లు కేటాయించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తా అన్నారు. గోదావరి, కృష్ణా పుష్కరాలను, సమ్మక్క సారాలమ్మ జాతరను ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున గ్రీన్ ఛానల్ లో నిధులు విడుదల చేస్తా అన్నారు. మంథని నియోజక వర్గం ప్రజలు అదృష్టంగా గర్వంగా ఫీలయ్యే నాయకుడు మంత్రి శ్రీధర్‌బాబు అని, తప్పకుండా మంథని నియోజక వర్గం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. సరస్వతి పుష్కరాలు ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను, ఇతర శాఖల అధికారులను అభినందించారు.

-రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ..ముఖ్యమంత్రిదేవాదాయ శాఖ మంత్రి ప్రత్యేక కృషి వల్ల ఈ రోజు పుష్కరాలను అంగరంగ వైభవంగా నిర్వహించుకుంటున్నామని అన్నారు. మొట్టమొదటి సారి కాశీలో ఏవిధంగా హారతి ఇస్తారో సరస్వతి హారతి కాళేశ్వరంలో చేయాలని ముఖ్యమంత్రి సూచన మేరకు కాశీ నుండి పండితులను ప్రత్యేకంగా రప్పించడం జరిగిందని అన్నారు. భక్తుల సౌకర్యార్థం టెంట్ సిటీ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని శాఖల సమన్వయంతో రాబోవు 11రోజుల పాటు జరిగే పుష్కరాలను విజయ వంతంగా నిర్వహించబో తున్నామని అన్నారు. మాదవానంద సరస్వతి సూచన మేరకు దేవాలయాల పవిత్రను కాపాడాలని కోరారు. ముఖ్య మంత్రి సూచనల మేరకు కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలను నిర్వహిస్తున్నామని, పెద్ద చరిత్ర కలిగిన కాళేశ్వరానికి మాస్టర్ ప్లాన్ ద్వారా నిధులు కేటాయించాలని కోరారు. గోదావరి పుష్కరాలకు ఏర్పాట్లు చేయాలని సీఎంను కోరారు. మారుమూల ప్రాంతం అయిన కాళేశ్వరం టూరిజం హబ్‌గా అభివృద్ధి చేయాలని కోరారు. తన తండ్రి శ్రీపాదరావు ఆశయాల మేరకు నియోజకవర్గం అభివృద్ధి చేస్తున్నామని, సీఎం ప్రత్యేక చొరవతో ఇంకా అభివృద్ధి చేస్తామని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో 3కోట్ల రూపాయలతో బస్టాండ్ నిర్మాణానికి నిధులు విడుదల చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.

### మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ..

పుష్కరాలను అంగరంగ వైభవంగా జరగాలని గొప్ప సంకల్పంతో ఈరోజు పుష్కరాలను నిర్వహించుకుంట ున్నామని తెలిపారు. దేశంలో ఇతర రాష్ట్రాలు తెలంగాణను చూస్తున్నాయని,గతంలో ఎన్నడు లేని విధంగా గోదావరి హారతి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కృషి వల్ల భక్తుల సౌకర్యార్థం సరస్వతి పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.



దేవాదాయశాఖతో పాటు ఇతర శాఖల అధికారులు ఎంతో గొప్పగా ఏర్పాట్లు చేశారని అభినందించారు. తెలంగాణ రాష్ట్రంలో సరస్వతి పుష్కరాలను ఘనంగా నిర్వహించుకుంటున్నామని, ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో వచ్చే గోదావరి, ప్రాణహిత , కృష్ణ పుష్కరాలు, మేడారం జాతరలను ఘనంగా నిర్వహించబోతున్నామని అన్నారు. భక్తుల వేసవి దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా ఉండాలని గోదావరి పరిసరాల్లో భక్తులు స్నానాలు చేసి వ్యర్థాలను గోదావరిలోను, పరిసరాల్లో వేయకుండా పరి శుభ్రత పాటించాలని కోరారు.అధికారులు మిగిలిన 111 జరగబోయే కార్యక్రమాలను నిబద్ధతతో పని చేసి పుష్క రాలను విజయవంతం చేయాలని సూచించారు. భక్తులు పుష్కర స్నానం చేసి క్షేమంగా ఇంటికి చేరుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పెద్ద ఎత్తున పుష్కరాలకు ఏర్పాట్లు చేసిన అధికారులను అభినందించారు.

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ..

రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొట్టమొదటి సారిగా ఈ రోజు ఇంత ఘనంగా సరస్వతి పుష్కరాలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. దేశ ప్రజల సంక్షేమాన్ని, రాష్ట్ర ప్రజల క్షేమాన్ని కాంక్షించి ఈ పుష్కరాలను నిర్వహించడం శుభ సూచకమని అన్నారు.రాష్ట్ర ఆర్థిక



పరిస్థితి బాగా లేకున్న ఈ పుష్కరాలను ఘనంగా నిర్వహించడానికి కృషి చేసిన ముఖ్య మంత్రి ధన్యవా దాలు తెలిపారు.రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మహాకాళీ, మహాలక్ష్మీ కటాక్షాలతో తెలంగాణ రాష్ట్రంలో సరస్వతి కటాక్షంతో మంచి విద్యను విద్యార్థులను అందించాలని సరస్వతి అమ్మ వారి కటాక్షం ఉండాలని కోరుతూ ఎంత పెద్ద ఎత్తున పుష్కరాలకు ఏర్పాట్లు చేసిన ముఖ్య మంత్రి గారికి ధన్యవాదాలు తెలుపారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా ఏర్పాట్లు చేసిన అధికారులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, లక్ష్మణ్, శాసన సభ్యులు మక్కడ్ ఠాకూర్, నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, మక్కన్ సింగ్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ వినయ్ క్రిష్ణా రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, దేవాదాయ శాఖ డైరెక్టర్ వెంకట్ రావు, ఎస్పి కిరణ్ ఖరే తదితరులు పాల్గొన్నారు. అనంతరం కాశీ పండితులు 45 నిమిషాల పాటు నిర్వహించిన సరస్వతి నవరత్న హారతి కార్యక్రమాన్ని వీంచారు. ఈ సందర్భంగా పేల్చిన బాణాసంచా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# సరస్వతీ..నమోస్తుతే:

మొదటి పేజీ తరువాయి

త్రివేణి సంగమ క్షేత్రం, త్రిలింగ క్షేత్రం అయిన కాళేశ్వరం అత్యంత అరుదైన ఘట్టానికి వేదికగా నిలిచింది. ఇప్పటి వరకూ సాంప్రదాయానికే పరిమితమైన సరస్వతి పుష్కరాలు ఈ సారి అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. గణపతి పూజతో..గోదావరి, ప్రాణహిత నదులు కలిసిన చోట అంతర్వాహినిగా సరస్వతి నది ఉద్భవించిన ప్రాంతంలో గురువారం ఉదయం 5.44 గంటలకు సరస్వతి పుష్కరాలు ప్రారంభం అయ్యాయి. గోదావరి పుష్కరాల సమయంలో (వీఐపీ ఘాట్) సరస్వతి ఘాట్‌లో సరస్వతి నది పుష్కరాలను నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఆయన సతీమణీ దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, హైకోర్టు న్యాయమూర్తి సూరపల్లి నంద, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ట్రేడింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డిలతో పాటు పలువురు ప్రముఖులు త్రివేణి సంగమ క్షేత్రంలో సరస్వతి పుష్కర వేడుక ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. విఘ్నాధిపతి అయిన విఘ్నేశ్వరునికి తొలి పూజలు చేసిన తరువాత సరస్వతి నది పుష్కర మహోత్సవ వేడుకలకు అంకురార్పరణ చేశారు. పీఠాధిపతిచే అత్యంత అరుదైన సరస్వతి పుష్కరాల సందర్భంగా త్రివేణి సంగమంలో పుష్కర స్నానలను కూడా నిర్వహించారు. శ్రీ గురుమదానానంద సరస్వతి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ



పీఠాధిపతిచే పుష్కర స్నానం ప్రారంభం

మాధవానంద సరస్వతి స్వామి పుష్కర స్నానాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సరస్వతి నదికి ప్రత్యేక పూజలను వేద పండితులు నిర్వహించారు. అనంతరం శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి, శ్రీ శుభానంద దేవి, సరస్వతి మాత ఆలయాలను ప్రముఖులు సందర్శించుకు న్నారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. పుష్కరాలు నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ నేతృత్వంలోని జిల్లా యంత్రాంగం గత కొన్ని రోజులుగా అవిశ్రాంతంగా శ్రమించి భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి పుష్కర స్నానాలు ఆచరించి చదువుల తల్లి సరస్వతి మాతా ఆశీస్సులు పొందాలని సూచించారు.

# సర్వపూర్ ఐకెపిలో 50 బస్తాల సీఎంఆర్ ధాన్యం మాయం

మొదటి పేజీ తరువాయి

సెంటర్‌ను పర్యవేక్షి ంచాల్సి న సంబంధిత అధికారులు, సెంటర్ నిర్వాహకుల నిర్లక్ష ్యంగా కారణంగానే ఈ తప్పిదం జరిగినట్లుగా తెలుస్తుంది. ధాన్యం తూకం వేసుకున్న సందర్భంలో తప్పుగా నమోదు చేసుకున్నారా లేక హమాలీల వద్ద గాని, నిర్వాహకుల వద్ద గాని, లారీ డ్రైవర్, రైస్ మిల్లర్ల వద్ద గాని తప్పిదం జరిగిందా అనే కోణంలో జిల్లా స్థాయి అధికారులు విచారణ చేపడుతు న్నారు. సర్వపూర్ లో ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు సంబంధించిన 50 ధాన్యం బస్తాలు మిస్సింగ్ అయ్యాయని అడిషనల్ కలెక్టర్ ఎం. సంపత్ రావుకు సమాచారం అందిన వెంటనే ఆయన సివిల్ సప్లై డిఎం రాంపతికి వెళ్లి సెంటర్‌ను పరిశీలించాల్సిందిగా ఆదేశించి నట్లు తెలిసింది. ఆయన ఆదేశం మేరకు డిఎం సివిల్ సప్లై సర్వాపూర్ ఐకెపి కేంద్రానికి వెళ్లి విచారణ చేపట్టా రు. ఎవరు తప్పు చేసినా ఎక్కడ మిస్టేక్ జరిగిన వెంటనే సరి చేసుకోవాలని, సెంటర్ నిర్వాహకులు గాని మిల్లర్లు గాని లారీ డ్రైవర్ కానీ తప్పు చేస్తే సరి చేసుకుని ధాన్యం లెక్క తేల్చాలని డి.ఎం సివిల్ సప్లై తెలిపినట్లు సమా చారం. లేనిపక్షంలో రైతుల ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేసి తేల్చాల్సి ఉంటుందని వారిని హెచ్చరించినట్లు తెలిసింది. సెంటర్ హమాలీలు తెలిపిన వివరాలలోకి వెళితే.., సర్వాపూర్ సరస్వతి మహిళా సమాఖ్య ఐకెపి ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రం మంజూరు కావడంతో గ్రామంలో ధాన్యం కొనుగోలు చేపట్టారు. ఇప్పటికీ ఐదు లారీల ధాన్యం మల్లంపల్లి మండలంలోని వాసవి రైస్ మిల్లుకు దిగుమతి చేశారు. ఎప్పుడు ఎలాంటి మిస్టేక్ లేని, తరుణంలో ప్రస్తుతం ఇలాంటి తేడా ఎందుకు వచ్చిందని అటు రైతులు అధికారులు మదన పడుతున్నా రు. సర్వాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మీ నారాయణ, శ్రీను, గణేష్, ప్రభాకర్, వీరస్వామి, సాంబయ్య, కళ్యాణి లకు చెందిన కూనవరం సన్నరకం దాన్యం 729 బస్తాలను స్థానిక హమాలీలు కాంట వేసి 729 బస్తాలను లారీపైకి లోడింగ్ చేసి పరదా కప్పి కట్లు బిగించారు. ధాన్యంతో లారీ (ఏపీ 29 టీ ఏ 9907) మల్లంపల్లి మండలంలోని వాసవి రైస్ మిల్లుకు వెళ్ళింది. మిల్లు యాజమాన్యం లారీలోనీ ధాన్యం బస్తాలను నిండించుకు న్నారు. అనంతరం లారీ బరువు దాన్యం బరువును పోల్చగా ట్రక్ షీట్ లో ఉన్న ధాన్యంతో సరి పోలడం లేదు. దీనితో మిల్లు యజమాని సెంటర్ నిర్వాహకులకు ఫోన్ ద్వారా సమాచారం అందించినట్లు తెలిపారు. బస్తాలు తక్కువ వచ్చాయని సమాచారం తెలుసుకున్న హమాలీలు, ట్రాక్టర్లో సంబంధిత మిల్లు వద్దకు వెళ్లి అడుగుదామని పోతున్న క్రమంలో జంగాలపల్లి వరకు వెళ్లాక సెంటర్ నుండి సిసి ఫోన్ చేసి డిఎం సివిల్ సప్లై వస్తున్నారని మీరు తిరిగి సెంటర్ వద్దకు రావాలని కోరగా వారు సెంటర్ వద్దకు వెళ్లినట్లు సమాచారం. ములుగు డిఎం సివిల్ సప్లై రామ్ పతి రికార్డులను పరిశీ లించి, సెంటర్ నిర్వాహకులు హమాలీలతో రైస్ మిల్లరు తో లారీ డ్రైవర్తో మాట్లాడుతూ ఎవరు మిస్టేక్ చేసిన వారు ఇబ్బంది పడాల్సి వస్తుందని, రైతులకు సంబం ధించిన 50 బస్తాల లెక్క తేల్చాలని హెచ్చరించినట్లు తెలిసింది.

### సెంటర్ నిర్వాహకుల నిర్లక్ష్యం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేప ట్టిన ధాన్యం కొనుగోళ్లపై ఆయా సెంటర్ల నిర్వాహకులు నిర్లక్ష ్యంగా వ్యవహరిస్తున్నారు. కేంద్రానికి రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని నిబంధన మేరకు కంట వేయిం చి, రికార్డుల్లో నమోదు చేసుకొని, పక్కా లెక్క చూసు కుని దగ్గరుండి లారీలో లోడ్ చేయించాల్సి న సెంటర్ నిర్వాహకులు అవేమీ పట్టనట్లు ఉండడంతో ఇలాంటి తప్పిదాలు జరుగుతున్నాయి. వీటిని పర్యవేక్షి ంచాల్సి న సెంటర్ ఇన్చార్జిలు కూడా పట్టింపు లేనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### రైతులకు న్యాయం చేయాలి

ఆరుగాలం శ్రమించి పండించిన రైతులకు నష్టం జరగ కుండా చూడాల్సిన బాధ్యత సెంటర్ నిర్వాహకులు, అధికారులపై ఉందని పలువురు రైతులు పేర్కొం టున్నారు. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పండించి న పంటకు గిట్టుబాటు ధర వస్తుందని సెంటర్లకు ధాన్యం తీసుకువస్తే, సెంటర్లో కొనుగోలు చేసిన ధాన్యం మిల్లర్లకు తీసుకెళ్లగా, వారు ఎఫెక్యూ నిబంధనల ప్రకారం లేదని క్వింటాల్కు మూడు నుంచి ఐదు కిలోల వరకు కటింగ్ చేస్తున్నారని రైతులు ఆవేదన చెందుతు న్నారు. అయితే ధాన్యం తీసుకోకుండా కొంతమంది మిల్లర్లు రైతులను ఇబ్బంది చేస్తుండడం తో ఫిర్యాదులు అందగానే సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రైస్ మిల్లర్ వద్దకెళ్లి ధాన్యాన్ని పరిశీలించి సమస్యను పరిష్కరిస్తున్నారు. సర్వాపూర్ రైతులకు న్యాయం చేస్తాం డి ఆర్ డి ఓ పి డి సంపత్ రావు సర్వాపూర్ గ్రామానికి చెందిన రైతులకు న్యాయం చేస్తామని డిఆర్డిఓ పిడి, అడిషనల్ కలెక్టర్ ఎం. సంపత్ రావు ప్రభాతవార్తకు తెలిపారు. సుమారు 50 బస్తాల ధాన్యం మాయమైనట్లు తన దృష్టికి వచ్చిందని, వెంటనే డిఎం సివిల్ సప్లై ని పంపించి విచారణ ఆదేశించానని తెలిపారు. ధాన్యం మాయమవడం ఉద్దేశపూర్వకంగా జరిగిందా? లేక ఏదైనా తప్పుగా లెక్కించడం వల్ల జరిగిందనే కోణంలో విచారిస్తున్నామని ఆయన తెలిపారు.

# శిక్షణలు ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంచుతాయి

**అధునాతన బోధన ఉపాధ్యాయుల లక్షణంగా ఉండాలి**

**ఉపాధ్యాయులు ఎప్పుడూ ముందుచూపుతో వ్యవహరించాలి**

**21వ శతాబ్దపు నైపుణ్యాలను ఉపాధ్యాయులు కలిగి ఉండాలి**

**విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించడానికి ఉపాధ్యాయుల కృషి చేయాలి**

**ఉపాధ్యాయుల శిక్షణలో సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

ప్రభాతవార్త సుబేదారి:

హనుమకొండ జిల్లాలో జరుగుతున్నటువంటి ఉపాధ్యాయుల శిక్షణలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గురువారం రోజు సందర్శించి ఉపాధ్యాయులతో మమేకమయ్యారు. శిక్షణలు ఏ విధంగా జరుగుతున్నాయో జిల్లా విద్యాశాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం శిక్షణ పొందుతున్న వివిధ సబ్జెక్టులలో శిక్షణ పొందుతున్నటువంటి ఉపాధ్యాయుల సమావేశపు హాలులలోకి ప్రవేశించి ఉపాధ్యాయులతో ముచ్చటించారు. శిక్షణలు ఎలా ఉన్నాయి? ఇంకా ఏమైనా నూతన పద్ధతులు , నూతన విషయాల పట్ల శిక్షణ అవసరము ఉందా అని తెలుసుకున్నారు. ఉపాధ్యాయులందరూ అధునాతన బోధన పద్ధతులతో పాటు, 21వ శతాబ్దపు బోధన మెలకువలను కలిగి ఉండాలని, దానికోసము శిక్షణలు అవసరమని ఆమె తెలిపారు. ప్రభుత్వము బైలింగ్వల్ ద్విభాష పాఠ్యపుస్తకాలను అందిస్తుందని, వాటి యొక్క అవసరము ఎలా ఉందని , వాటి ఉపయోగం ఎలా ఉందని ,ఆమె ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులలో ఆంగ్లం నైపుణ్యాలు పెంచాలని, తరగతి గదిని డిజిటలైజ్ చేయడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని, విద్యార్థుల యొక్క ప్రవర్తనలను గమనించి, వారికి నైతిక విలువల పెంపు పట్ల అవగాహన కల్పించాలని, మార్గదర్శనం చేయాలని ఆమె తెలిపారు. ప్రతి ఉపాధ్యాయుడు కూడా ఇంటర్ ఆక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ ను ఉపయోగించి బోధన చేయాలని, ఉపాధ్యాయులు బోధనోపకరణాలను వాడటం ద్వారా విద్యార్థుల యొక్క అభ్యసనము సులువు అవుతుందని ఆమె తెలిపారు. గత మూడు రోజులుగా స్కిల్ స్టార్ కు ఇంటర్నేషనల్ పాఠశాలలో జరుగుతున్నటువంటి శిక్షణలలో సుమారు 470 మంది ఉపాధ్యాయులు గణితము, ఆంగ్లము ,సాంఘిక శాస్త్రము, ఉర్దూ ఉపాధ్యాయులు, ప్రత్యేక ఉపాధ్యాయులు, మండల స్థాయి రిసోర్స్ పర్సన్ లకు శిక్షణ కొనసాగుతోంది. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి డి. వాసంతి, గుణాత్మక విద్య సమన్వయకులు ఏ. శ్రీనివాస్, సమ్మిళిత విద్య కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి, సెంటర్ ఇన్చార్జిల, రిసోర్స్ పర్సన్ లు పాల్గొన్నారు.



# ఈ నెల 25 యూపీఎస్సీ సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ పరీక్ష

**జిల్లా పరిధిలో 10 పరీక్షా కేంద్రాలు పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు...**

**కలెక్టర్ ప్రావీణ్య..**

ప్రభాతవార్త సుబేదారి:

యూపీఎస్సీ సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ 2025 నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో మే 25న జరగనున్న యూపీఎస్సీ సివిల్ సర్వీస్ పరీక్ష నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ఆధ్వర్యంలో చేయాల్సి న ఏర్పాట్లపై అధికారులతో సమీక్షి ంచారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ యూపీఎస్సీ సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ కోసం హనుమకొండ జిల్లా పరిధిలో 10 పరీక్షా కేంద్రాలను కేటాయించడం జరిగిందన్నారు. పరీక్షను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. యుపిఎస్సి సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షను 4141 మంది అభ్యర్థులు రాయనున్నట్లు పేర్కొన్నారు. ఈ పరీక్ష రెండు సెషన్లలో ఉంటుందన్నారు. మొదటి సెషన్ పరీక్ష మే 25న ఉదయం 9:30 నుండి 11:30 గంటల వరకు, రెండో సెషన్ లో పరీక్ష మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 4:30 గంటల వరకు ఉంటుందన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు 30 నిమిషాల ముందుగానే చేరుకోవాలన్నారు. ఉదయం 9 తర్వాత, మధ్యాహ్నం 2 గంటల తర్వాత పరీక్ష కేంద్రంలోని కి అనుమతించరని పేర్కొన్నారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డు తో పాటు అందులో పేర్కొన్న గుర్తింపు కార్డులలో ఏదైన ఒక కార్డును వెంట తెచ్చుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రంలోనికి ఎలాంటి ఎలక్ట్రానిక్



ఎ ́ రి క ́ ం ా ల ు అనుమతించబడవన్నారు. పరీక్ష కేంద్రానికి అడ్మిట్ కార్డు తో పాటు పెన్ను, పెన్సిల్ను వెంట తెచ్చుకోవాలన్నారు చేతి గడియారాలు కూడా అనుమతించబడవని అన్నారు. యుపిఎస్సి ప్రిలిమినరీ పరీక్షలు ఉన్న దృష్ట్యా పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ ఉదయం 6 గంటల నుండి పరీక్ష పూర్తయ్యే వరకు అమల్లో ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల చుట్టూ ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఒక ఏఎన్ఎం, ఆశా కార్యకర్తను అందుబాటులో ఉంచి అవసరార్థులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేయాలన్నారు. యూపీఎస్సీ పరీక్షలను నిర్వహిస్తున్న దృష్ట్యా విద్యుత్ శాఖ అధికారులు నిరంతరాయంగా విద్యుత్తును సరఫరా చేయాలన్నారు. పరీక్ష నిర్వహించే రోజున ఆర్టీసీ బస్సులు ఉదయం 7 గంటల నుండి ప్రారంభమవుతాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి, డీఈఓ వాసంతి, టీజీ ఎన్పీడీసీఎల్ ఎస్ ఈ మధుసూదన్ రావు, తహసీల్దార్లు, పరీక్షా కేంద్రాల సూపర్వైజర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కేతిడి దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్ర

ప్రభాతవార్త సుబేదారి:

గురువారం రోజు సాయంత్రం 59వ డివిజన్ కాంగ్రెస్ ఇంచార్జ్ కేతిరెడ్డి దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్రను ఎన్జీవోస్ కాలనీలోని స్నేహ నగర్ ఆంజనేయస్వామి దేవాలయం నుండి ప్రారంభమై పురవీధుల్లో ఊరేగింపుగా భక్తిశ్రద్ధలతో హనుమాన్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భవాని నగర్ లోని భవాని మాత ఆలయం నుండి ఎక్సైజ్ కాలనీలోని శ్రీ లక్ష్మీ ్ర గణపతి దేవస్థానం వద్ద కు చేరుకొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని హనుమాన్ భక్తులు భజనలు చేస్తూ శోభాయాత్రను ముగించారు



# షార్ప్ కిడ్స్ అబాకస్ సమ్మర్ క్యాంప్ ప్రారంభం

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

షార్ప్ కిడ్స్ అబాకస్ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరం గురువారం శాంతి గురు రాజ్ ఆధ్వర్యంలో ప్రారంభమైందిఅబాకస్ వలన జ్ఞాపకశక్తి ,స్థిరత్వం మానసిక స్థితి మెరుగవుతుందిగణితంలో కష్టమైన లెక్కలను సైతం క్షణాల్లో సులువుగా చేయగలిగే మేధాశక్తి పెరుగుతుంది .ఎంసెట్ ఐఐటి త్రిబుల్ ఐటీ మొదలగు పరీక్షలలో లెక్కలను సులభతరంగా చేయడానికి వీలవుతుంది అబాకస్ అనేది మెదడుకు ఒక వ్యాయామం షార్ట్ కిడ్స్ అబాకస్ సుమారు 15 సంవత్సరాలుగా వరంగల్లో నిర్వహించబడుతుంది త్రినగరంలో 18 అబాకస్ సెంటర్లు నడపబడుతున్నాయి. ఈ సెంటర్లన్నీ కూడా నైపుణ్యం కలిగిన గృహిణిలచే నడపబడుతున్నాయి ఈ వేసవి శిబిరాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాల్సిందిగా సంస్థ నిర్వాహకులు కోరారు.



## నేరాలు-దారుణాలు

# తాగిన మత్తులో యువకుని పై దాడి

ప్రభాత వార్త ఎల్కతుర్తి.



ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామానికి చెందిన వల్లెపు రాజు పై దామేర గ్రామానికి చెందిన ఆలకుంట అనిల్ 30 అలకుంట తెల్ల రాజు 20 వల్లేపు అభి 19 అనువారు బుధవారం రాత్రి 6 గంటల సమయంలో తాగిన మత్తులో ఉండి నాపై దాడి చేసినట్లు ఎలుకతుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు వారు మీడియాకు వివరించారు ఈ సందర్భంగా వాల్లేపు రాజు మాట్లాడుతూ పందుల విషయంలో చిన్న గొడవ కారణంగా ముగ్గురు నాపై దాడి చేశారని తన ఫిర్యాదులు పేర్కొన్నారు వారిపై చట్టరీత్య చర్య తీసుకొని నాకు న్యాయం చెయ్యాలని వారితో నాకు ప్రాణహాని ఉందని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. ........

# అనధికారిక లేఅవుట్లు వెలియకుండా చర్యలు

**వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి**

**ఎల్ ఆర్ ఎస్ గడువు పెంపు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి: టౌన్ ప్లానింగ్ అధికారుల తో సమీక్ష..**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

అనధికారిక లేఅవుట్లు వెలియకుండా చర్యలు తీసుకోవాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం లో టౌన్ ప్లానింగ్ అధికారులతో జరిగిన



సమావేశంలో మేయర్ అనధికారిక లేఅవుట్లు వెలియకుండా చర్యలు, ఎల్ ఆర్ ఎస్ పురోగతిని సమీక్షి ంచారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లా డుతూ ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుదారుల సౌకర్యార్థం అనధికార ప్లాట్లు, లే అవుట్ల ను క్రమబద్ధీకరించుకోవడానికి ప్రభుత్వం 25!! రీబెట్ తో ఈ నెల 31 వరకు గడువును పొడగించిందని, ఈ సువర్ణ అవకాశాన్ని నగరవాసులు సద్వినియోగం చేసుకోవానెలా ప్రోత్స హించాలని అధికారులను సూచించారు. ఇప్పటివరకు 30,500 దరఖాస్తులు స్వీకరించడం ద్వారా రూ.130.50 కోట్లఆదాయం బల్దియా కు సమకూరుందని, రెగ్యులేషన్ రుసుము చెల్లించిన దరఖాస్తుదారులకు త్వరితంగా ప్రొసీడింగ్స్ అందజేయాలని ఆదేశించారు. గ్రేటర్ వరంగల్ నగరంలో అనధికారిక లేఅవుట్లు వెలియకుండా టౌన్ ప్లానింగ్ అధికారులు నిత్యం క్షేత్రస్థాయిలో పర్యవేక్షి ంచాలని మేయర్ అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్ జి,రవీందర్, ఏసీపీలు రజిత ,ఖలీల్ శ్రీనివాస్ రెడ్డి టి పి ఎస్ ఏర్షాద్ తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్‌సెంటర్ మెంబర్ ఇన్చార్జిగా ఆచార్య ప్రసాద్ కొనసాగింపు

ఎడ్యుకేషన్ కేయూ, మే 15 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయ ఆరోగ్య కేంద్ర మెంబెర్ ఇంచార్జ్‌గా ఆచార్య ఎన్.ప్రసాద్‌ను తిరిగి ఉత్తర్వులు వెలువడే వరకు కొనసాగిస్తూ ఉత్తర్వులు జారి చేసిన రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య ప్రసాద్‌ను అభినందించారు.






## వేసవి శిక్షణ శిబిరాన్ని ఉపయోగించుకోవాలి

**-జిల్లా అథ్లెటిక్ చైర్మన్ పంతకాని సమ్మయ్య**

*కాటారం, మే 15, ప్రభాతవార్త*



వేసవి శిక్షణ శిబిరాన్ని ఉపయోగించుకోవాలని జిల్లా అథ్లెటిక్ చైర్మన్, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య అన్నారు. పిల్లలకు ప్రతి రోజు ఉచిత కోడిగుడ్లు మరియు అరటి పండ్లు ప్రధానం చేస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు అజ్మీర శ్రీకాంత్ నాయక్ మరియు కాటారం వ్యాపారి మద్ది సంపత్ కాటారం మండల కేంద్రంలో జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరం లో ఉచిత కోడిగుడ్ల పంపిణి కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా అథ్లెటిక్ చైర్మన్ పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ..ఈ శిక్షణ శిభిరంని పిల్లలు అందరు సద్వినియోగం చేసుకోవాలని, వేసవి అనంతరం కూడా ఈ శిక్షణ శిభిరం కొనసాగుతుందన్నారు. ఈ అవకాశాన్ని పిల్లలు అందరు ఉపయోగించుకొని భవిష్యత్‌లో క్రీడల్లో రాణించాలని కొనియాడారు. ఈ సందర్భంగా పిల్లలకు ఉచితంగా కోడిగుడ్లు మరియు అరటి పండ్లు పంపిణి చేస్తున్న అజ్మీర శ్రీకాంత్ నాయక్ మరియు మద్ది సంపత్‌ని పంతకాని సమ్మయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరి కుమార్ యాదవ్, అక్కపాక రమేష్, పిఈటీ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

*చిట్యాల రూరల్, మే 15, ప్రభాతవార్త*

:అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలో 55 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి ఆయన భూమిపూజ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఎంపికలో అధికారులు ఎలాంటి తప్పిదాలు చేయవద్దని, అర్హులైన వారికి న్యాయం చేయాలని అన్నారు. గ్రామాల్లో నివాసం ఉంటూ ఇల్లు లేకుండా ఉన్న వారిని లబ్ధిదారులుగా గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల మేరకు గృహాలను నిర్మించుకోవాలని కోరారు. దశాబ్ద కాలంలో గత ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేక పోయిందని ఎంతోమంది ఆశతో ఇండ్ల కోసం ఎదురు చూసి విసిగిపోయారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు అర్హులందరికీ దశల వారీగా ఇల్లు మంజూరవుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వంపై ప్రతి పక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలని కార్యకర్తలకు సూచించారు. వట్టిమర్తి గ్రామ పరిధిలో లింకు రోడ్డును వేయిస్తామని, సమస్యలను పరిష్కరిస్తామని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీవో జయలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, వెలిమినేడు పంచాయతీ కార్యదర్శి తాడికొండ లింగస్వామి, మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ్మ, ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ జడల చినమల్లయ్య, మాజీ సర్పంచ్ బుర్రి రవీందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సాగర్ల నరేష్, నాయకులు బట్టు అయిలేష్, కొంపెల్లి వెంకట్ రెడ్డి, సుర్కంటి సత్తిరెడ్డి, అంతటి నర్సింహ, గోలి గణేష్, అర్రూరి శ్రీశైలం, జైకాని నాగరాజు, బొబ్బల రాంరెడ్డి, ఏర్పుల పరమేష్, మల్లెబోయిన మల్లేష్ పాల్గొన్నారు.

## సీఎం ముందు గడ్డం వర్గీయులు ప్లకార్డులతో నిరసన

**-ప్రోటోకాల్ విస్మరిస్తున్నారని నినాదాలు**

**-అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించిన పోలీసులు**

*కాళేశ్వరం, మే 15, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సరస్వతి పుష్కరాలలో దేవాదాయ శాఖ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ ఫోటో లేదని సుమారు 40 మంది గడ్డం వంశీకృష్ణ అనుచరులు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు ప్ల కార్డులతో నిరసన చేపట్టారు. దళిత ఎంపీ కావడంతోనే ప్రోటోకాల్ విస్మరిస్తున్నారని నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. నిరసన తెలిపిన వారిని నిలువరించిన పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*మహాముత్తారం, మే 15, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం నర్సింగాపూర్ గ్రామంలో గుడికందుల సతీష్ ఇటీవల మరణించగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ నాయకులు గురువారం పరామర్శించారు. ఈమేరకు బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు లక్కిరెడ్డి ప్రశాంత్ రెడ్డి రూ.5,016/-లను ఆర్థిక సహాయం అందజేశారు. వారివెంట బిఆర్ఎస్ పార్టీ నర్సింగాపూర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, యూత్ సభ్యులు ఉన్నారు.

## మా పొట్ట కొట్టొద్దు

**రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన ఆటో డ్రైవర్స్**

*కాళేశ్వరం, మే 15,ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ఈనెల 15 నుండి 26 వరకు అట్టహాసంగా జరుగుతున్న సరస్వతి పుష్కరాల మహోత్సవంలో కాళేశ్వరం గ్రామానికి చెందిన సుమారు 92 మంది ఆటో యూనియన్ సభ్యులు సరస్వతి పుష్కరాలకు తాత్కాలికంగా ఏర్పాటు చేసిన బస్టాండ్ వద్ద బైఠాయించి నిరసన తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన ఆటో యూనియన్ సభ్యులు12 రోజులు పాటు పుష్కరాలకు త్రివేణి సంఘమానికి అధిక సంఖ్యలో భక్తులు వస్తారని సమాచారంతో స్థానిక సిఐ ఎస్ఐ లను ఆటో డ్రైవర్లు కలిసి ఆటోలు నడపడానికి ముందస్తుగా పర్మిషన్ తీసుకున్నారు తీరా సమయానికి వచ్చేసరికి పోలీసులు ఆటోల ద్వారా భక్తులు వెళ్లకుండా నిలిపివేశారు ఆగ్రహించిన ఆటో డ్రైవర్లు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆటోలు నడిపించాలని పోలీసులకు సూచించిన పోలీసులు పట్టించుకోకపోవడంపై నిరసన చేశారు విషయం తెలుసుకొని నిరసన వద్దకు కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి చేరుకొని పై అధికారులతో మాట్లాడి ఆటోలు నడిచేలా ప్రయత్నం చేస్తానని చెప్పడంతో డ్రైవర్లు నిరసన విరమించారు ఈ కార్యక్రమంలో సుమారు 70 మంది యూనియన్ సభ్యులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన నెక్కొండ మార్కెట్ చైర్మన్

*నెక్కొండ, మే 15, ప్రభాతవార్త*



నెక్కొండ పట్టణానికి చెందిన పుల్లూరి వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహానికి నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి వెంకటసుబ్బారెడ్డి, కసుమ చెన్నకేశవులు, ఇదునూరి సాయికృష్ణ, నెక్కొండ మార్కెట్ డైరెక్టర్ దొడ్డ విజయ్, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను, నెక్కొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్, సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతిరెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ ఇదునూరి దిలీప్, వనం యాకంతం, తాళ్లపల్లి భాస్కర్ తదితరులు మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## నరేష్ కుటుంబాన్ని పరామర్శించిన కుంభం

*మునుగోడు మే 15 ప్రభాత వార్త*

మునుగోడు మండలంలోని గూడపూర్ గ్రామపంచాయతీ పరిధిలో లక్ష్మిదేవి గూడెనికి చెందిన ఎంపల్ల నరేష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి గురువారం మృతుని నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం నరేష్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి రూ.20,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మృతుని భార్యకు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగం కల్పించేందుకు తానే స్వయంగా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. అలాగే నరేష్ పిల్లల చదువులకు అవసరమైన సహాయాన్ని అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్, మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, చండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు, నాయకులు బూడిద లింగయ్య యాదవ్, పందుల భాస్కర్, ముచ్చపోతుల శ్రీనివాస్, బిసం విజయ్, పందుల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

*నాంపల్లి,15మే,ప్రభాతవార్త:*

ఉపాధిహామీ కూలీలకు,ఫీల్డ్ అసిస్టెంట్‌లకు పెండింగ్ వేతనాలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొల్లూరి నరసింహ అన్నారు. గురువారం నాంపల్లిలో సంఘం సమావేశం బుషిపాక ప్రశాంత్ అధ్యక్షతన నిర్వహించారు. నరసింహ మాట్లాడుతూ కూలీలకు ఏడు వారాలుగా,ఫీల్డ్ అసిస్టెంట్‌లకు నాలుగు నెలలుగా వేతనాలు రావడంలేదని, అన్నారు. పని ప్రదేశాలలో సరైన సౌకర్యాలులేక ఇబ్బందులు పడుతున్నారని, మంచినీరు, టెంట్,ఓఆర్ఎస్,మెడికల్ కిట్ తదితర కనీస సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిదంగా కూలీలకు పని ముట్లు అందించాలని, 200రోజులు పనిదినాలు, రోజువారి వేతనం రూ.700 ఇవ్వాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాలలో ఫోటో స్కానింగ్ విధానం ఎత్తివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు ఎండి జానిమియా, కార్యదర్శి చెడిబుద్ధి ఉషయ్య, నేరెళ్ల సైదయ్య, కోరె అంజయ్య, మాణిక్యాల రెడ్డి, గాదె వెంకటేశ్వర్లు, బి.యాదయ్య, జాను, సైదులు, నరసింహ, ఆదాము, పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రంను సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ

<u>*ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం మే 5 :*</u>

హనుమకొండ జిల్లాలో స్థానిక స్కిల్ స్టార్క్ స్కూల్ లో జరుగుతున్నటువంటి ఉపాధ్యాయుల వేసవి శిక్షణ కేంద్రంను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఈరోజు సందర్శించి ఉపాధ్యాయులతో మమేకమయ్యారు. ఉపాధ్యాయులు ఎప్పుడూ ముందుచూపుతో వ్యవహరించాలని, 21వ శతాబ్దపు నైపుణ్యాలను కలిగి ఉండాలని, విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించ డానికి ఉపాధ్యాయుల కృషి చేయాలన్నారు. శిక్షణలు ఏ విధంగా జరుగుతున్నాయో జిల్లా విద్యాశాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వివిధ సబ్జెక్టులలో శిక్షణ పొందుతున్నటువంటి ఉపాధ్యాయుల సమావేశపు హాలులలోకి ప్రవేశించి ఉపాధ్యాయులతో ముచ్చటించారు. "శిక్షణలు ఎలా ఉన్నాయి? ఇంకా ఏమైనా నూతన పద్ధతులు , నూతన విషయాల పట్ల శిక్షణ అవసరము ఉందా?" లాంటి వివరాలు తెలుసుకున్నారు. ఉపాధ్యాయులందరూ అధునాతన బోధన పద్ధతులతో పాటు, 21వ శతాబ్దపు బోధనమెలకువలను కలిగి ఉండాలని, దానికోసము శిక్షణలు అవసరమని ఆమె తెలిపారు. ప్రభుత్వము బైలింగ్వల్ ద్విభాష పాఠ్య పుస్తకాలను అందిస్తుందని, వాటి యొక్క అవసరము ఎలా ఉందని , వాటి ఉపయోగం ఎలా ఉందని ,ఆమె ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులలో ఆంగ్ల నైపుణ్యాలు పెంచాలని, తరగతి గదిని డిజిటలైజ్ చేయడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని, విద్యార్థుల యొక్క ప్రవర్తనలను గమనించి, వారికి నైతిక విలువల పెంపు పట్ల అవగాహన కల్పించి మార్గదర్శనం చేయాలని ఆమె తెలిపారు. ప్రతి ఉపాధ్యాయుడు కూడా ఇంటర్ ఆక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ ను ఉపయోగించి బోధన చేయాలని, ఉపాధ్యాయులు బోధనోపకరణాలను వాడటం ద్వారా విద్యార్థుల యొక్క అభ్యసనము సులువు అవుతుందని ఆమె తెలిపారు. గత మూడు రోజులుగా స్కిల్ స్టార్క్ ఇంటర్నేషనల్ పాఠశాలలో జరుగుతున్నటువంటి శిక్షణలలో సుమారు 470 మంది ఉపాధ్యాయులు గణితము, ఆంగ్లము ,సాంఘిక శాస్త్రము, ఉర్దూ, ప్రత్యేక ఉపాధ్యాయులు, మండల స్థాయి రిసోర్స్ పర్సన్ లకు శిక్షణ కొనసాగుతోంది. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి డి. వాసంతి, గుణాత్మక విద్య సమన్వయకులు ఏ. శ్రీనివాస్, సమ్మిళిత విద్య కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి, సెంటర్ ఇన్చార్జిలు, రిసోర్స్ పర్సన్ లు పాల్గొన్నారు.



# పింగిళి కళాశాల డిగ్రీ కోర్సుల్లో హెల్త్ కేర్ మేనేజ్మెంట్,ఈ కామర్స్ ఆపరేషన్ లాంటి కొత్త కోర్సుల ప్రారంభం

<u>*ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం మే 5 :*</u>

స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో ఈ విద్యాసంవత్సరం 202526 లో రెండు నూతన డిగ్రీ కోర్సులను ప్రారంభిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. బి.చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల విద్యా కమిషనర్ ఏఈడిపి ఆధ్వర్యంలో బి.ఎస్సీ లో హెల్త్ కేర్ మేనేజ్మెంట్ ఇంటర్మీడియట్ బైపిసి, మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ మరియు డైరీ విద్యార్థులకు అలాగే బి.కాం లో ఈ కామర్స్ ఆపరేషన్ కోర్సు ఇంటర్మీడియట్ కామర్స్ మరియు సైన్స్ చదివిన విద్యార్థులకు ఈ కోర్సులను , కళాశాల విద్యా కమిషనర్ హైదరాబాద్ వారు సాంక్షన్ చేసినారు. ఇవి అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్‌లు (ఏ ఈ డి పి) ఇవి 3 సంవత్సరాల డిగ్రీ ప్రోగ్రామ్‌లు, ఈ కోర్సు లలో విద్యార్థులు రెండు సంవత్సరాల పాటు థియరీ విద్యను, ఆ తర్వాత పూర్తి చివరి సంవత్సరం స్టైపెండియరీ అప్రెంటిస్‌షిప్‌ను అభ్యసిస్తారు. ఈ విధానం వారి అభ్యాస ప్రయాణాన్ని సుసంపన్నం చేస్తుంది. ఇంకా యజమానులు కోరుకునే స్పష్టమైన నైపుణ్యాలతో వారిని సన్నద్ధం చేస్తుంది. విద్యార్థులు కనీస స్టైపెండ్ అందుకునే అవకాశం కూడా ఉంటుంది. అట్లాగే కళాశాల విశిష్టతల గురించి మాట్లాడుతూ వడ్డేపల్లిలోని పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలకు అరవై ఏళ్ల ఘనచరిత్ర ఉందనీ, ఈ కళాశాలలో చదివిన విద్యార్థులెందరో ఉన్నత రంగాలలో స్థిరపడ్డారని ప్రముఖ ఉద్యోగాల్లోనూ, విద్యా, వైద్య, శాస్త్ర, సాంకేతిక, రాజకీయ రంగాల్లోనూ అతిరథ మహారథులుగా ప్రజాసేవలో మమేకమై ఉన్నారనీ, పింగిళి కళాశాలకు జాతీయ స్థాయి న్యాక్ ఏ గ్రేడ్ గుర్తింపు, అటానమస్ హోదా మరియు నాణ్యతా ప్రమాణాలు గర్తించే ఐఎస్ఓ గుర్తింపు ఉన్నదనీ కళాశాలలోని అధ్యాపకులకు నెట్, సెట్, ఎంఫిల్, పిహెచ్ డి లాంటిఅత్యధిక విద్యార్హతలే కాకుండా దశాబ్దాల సుదీర్ఘ బోధనానుభవం ఉన్నది. సువిశాలమైన, సుందరమైన కళాశాల రెండంతస్తుల భవనం, అధునాతన సైన్స్ మరియు కంప్యూటర్ లాబ్ లు, అత్యాధునిక లైబ్రరీ, వర్చువల్, డిజిటల్, స్మార్ట్ తరగతి గదులు, విద్యార్థులకు ఆధునిక బోధన జరుగుతుంది.



సి వి ల్ స్ , గ్రూప్స్ , పోలీస్ , ఆర్మీ, అగ్నివీర్ ,ఏయిర్ పోర్స్ బ్యాంకింగ్, ఇంకా అనేక రకాల పోటీ పరీక్షలకు కెరీర్ గైడెన్స్ సెల్ ,టిఎస్ కెసి, టాస్క్ ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఎన్. సి .సి. స్పోర్ట్స్ , గేమ్స్ , కల్చరల్ , ఎన్ఎస్ఎస్, మహిళా సాధికారత విభాగాల ద్వారా కార్యక్రమాల నిర్వహణ, కళాశాలలో నిరంతరం జాబ్ మేళాలను నిర్వహించివిద్యార్థులకు ప్రముఖ కంపెనీలలో ఉద్యోగాలు ఇప్పించడం జరుగుతుందనీ కావున ఇంటర్ పాసైన విద్యార్థినీలు పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో డిగ్రీ అడ్మిషన్ తీసుకొని తమ భవిష్యత్ కు బంగారు బాటలు వేసుకోవలసిందిగా కోరారుబి ఎస్సీ( హెల్త్ కేర్ మేనేజ్మెంట్ )లలో అడ్మిషన్ పొందవచ్చు అని అన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. జి.సుహాసిని, ఐక్యూఏ సి !! దోస్త్ కో ఆర్డినేటర్ డా.సురేష్ బాబు, అకడమిక్ కో ఆర్డినేటర్ డా.ఎం.అరుణ బోధన బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఎస్ డబ్ల్యూ ఎఫ్ 4 వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

## ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ఎస్ రావు

<u>*మే 15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*</u>

వచ్చే నెల జూన్ 21, 22 తేదీల్లో ఖమ్మంలో జరిగే ఎస్ డబ్ల్యూ ఎఫ్ 4 వ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయడానికి టిజిఎస్ ఆర్టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర, జోనల్, రీజినల్, డివిజనల్, డిపో నాయకులు సిద్ధంగా ఉండాలని రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోలలోని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కార్మికులను అధిక సంఖ్యలో తీసుకొని వచ్చి మహాసభను విజయవంతం చేయడానికి ఇప్పటినుండే సమాయత్తం చేయాలని ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. ఎస్. రావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏ ఐ ఆర్ టి డబ్ల్యూ ఎఫ్ ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మయ్య, సి ఐ టి యు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాలడుగు భాస్కర్ విచ్చేస్తున్నారని వి ఎస్ రావు ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున రాష్ట్ర మహాసభకు అధిక సంఖ్యలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ కార్యకర్తలు మహాసభకు వచ్చే విధంగా అన్ని డిపోల అధ్యక్ష కార్యదర్శులు , రాష్ట్ర, రీజినల్, డివిజనల్ , బాధ్యులు బాధ్యత తీసుకొని ఈ మహాసభను విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాను అని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. ఎస్. రావు అన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన రేణుకుంట్ల సదయ్య.

<u>*శాయంపేట, మే 15,(ప్రభాతవార్త)*</u>

శాయంపేట మండలం తహరాపూర్ గ్రామానికి చెందిన రేణుకుంట్ల రవి సుగుణ కుమారుడు ప్రవీణ్ మోనిక వివాహ మహోత్సవానికి పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రేణుకుంట్ల సదయ్య పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. వీరితోపాటు బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల విజయ్ కుమార్(నాని), రేణుకుంట్ల కుమార్, గోవిందు రమేష్, ప్రవీణ్, సారంగపాణి, కొమ్ముల సతీష్ కుమార్ లు ఉన్నారు.



# మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయ పాత్రకు ఇవ్వొద్దు.. సిఐటియు..

## హనుమకొండ కలెక్టరేట్ ఎదుట ధర్నా..

## పశ్చిమ ఎంఎల్ఏ నాయిని ని కలిసిన హన్మకొండ సిఐటియు బృందం

<u>*ప్రభాతవార్త సుబేదారి:*</u>

అక్షయ పాత్రకు ఇవ్వద్దని అధికారులతో మాట్లాడతానని కార్మికులకు హామీ ఇచ్చిన ఎంఎల్ఏ నాయిని రాజేందర్ రెడ్డిగురువారం రోజు హన్మకొండ జిల్లాలో మద్యాహ్న భోజన పథకాన్ని అక్షయ పాత్రకు ఇవ్వొద్దని కోరుతూ హన్మకొండ సిఐటియు జిల్లా కమిటీ ఆద్వర్యంలో కలెక్టరేట్ ఎదుట అరగంట పాటు ధర్నా నిర్వహించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకు ఇవ్వొద్దని భోజన కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి సిఐటియు జిందాబాద్ అధికారుల మొండి వైఖరి నశించాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.. అనంతరం స్థానిక ఎంఎల్ఏ నాయిని రాజేందర్ రెడ్డి గారిని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి, హన్మకొండ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ జిల్లాలో మద్యాహ్న భోజన పథకాన్ని అనేక కష్టనష్టాలకోర్చి రెండు దశాబ్దాలుగా కార్మికులే నిర్వహిస్తున్నారన్నారనీ. ఇప్పుడు కార్మికులతో పాటుగా విద్యార్థినీ విద్యార్థులకు నష్టం చేకూర్చే అక్షయపాత్రకు మధ్యాహ్న భోజన పథకాన్ని ఇవ్వడం సరైనది కాదని ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకునే విధంగా స్థానిక ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు, మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ ప్రతి నెల సక్రమంగా గౌరవ వేతనం చెల్లించే విధంగా, బిల్లులను పెండింగ్ లో పెట్టకుండా ప్రతినెలా చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అధికారులు కార్మికులతో గానీ యూనియన్ నాయకులు తో గాని చర్చించకుండా ఇలాంటి నిర్ణయాలు చేయడం సరైనది కాదని దీంతో కార్మికులు రోడ్డుమీద పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అక్షయపాత్రకు ఇచ్చే ఆలోచనను విరమించుకునే అంతవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు !!!!! విషయాలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గారు అధికారులతో మాట్లాడి అక్షయపాత్రకిచ్చే నిర్ణయాన్ని నిలుపుదల చేస్తామని, పెండింగ్ బిల్లులు, ఉద్యోగ భద్రత మరియు వేతనాలకు సంబంధించిన విషయాలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి యూనియన్ నాయకులకు కార్మికులకు హామీ ఇవ్వడం జరిగింది.. ఈ ధర్నాలో శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ నిడిగొండ రజిత కె.సక్కుబాయి, పి.సమ్మక్క, పర్వీన్, పి. పద్మ, సంధ్య, లక్ష్మి మ, రాధిక, విజయ, వసుంధర, రాణి, తస్లీమ్, షమీం, సరిత, శైలజ, నిర్మల, భద్ర, సుభద్ర భాగ్యలత, రాజేశ్వరి పాల్గొన్నారు.





## పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం ఇవ్వాలి

### కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి

### సమ్మె నోటీసు ఇచ్చిన గ్రామ పంచాయతీ కార్మికులు

*గోవిందరావుపేట ప్రభాతవార్త.*



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని, పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, గ్రామపంచాయతీ వర్కర్స్ మండల కమిటీ నాయకుడు గరుగు ఐలయ్య అన్నారు. గురువారంగ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ కార్మికులు గోవిందరావుపేట ఎంపీడీవో తరపున జూనియర్ అసిస్టెంట్ ఏక్ బాల్ కి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి గరుగు ఐలయ్య మాట్లాడుతూ, కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు సిఐటియు ఆధ్వర్యంలో ఈనెల 20న కార్మిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమ్మె నోటిస్ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్మికులు ఈ సమ్మె కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు. గత అనేక సంవత్సరాలుగా గ్రామపంచాయతీ కార్మికులు చాలీచాలని వేతనాలతో జీవితాలు గడుపుతున్నారని ఆయన అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం నెలకు 26000 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని గ్రామపంచాయతీ కార్మికులకు రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు ఉప్పలయ్య, తాజుద్దీన్, సారమ్మ, సమ్మక్క, బాబు, రవి, కుమారస్వామి, రాజు, విజయ, కుమార్, సంపత్ ,వెంకన్న, సీతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సీడ్ కంపెనీలకు మంత్రి సీతక్క హెచ్చరిక

### రైతులకు నష్టపరిహారం చెల్లించకపోతే క్రిమినల్ చర్యలు

*ములుగు, మే 15, ప్రభాతవార్త :*

హైదరాబాదులోని అగ్రికల్చర్ డైరెక్టరేట్ కార్యాలయంలో విత్తన కంపెనీల ప్రతినిధులతో మంత్రి సీతక్క సమావేశం అయ్యారు. వాజేడు, వెంకటాపూర్ మండలాలతో పాటు కన్నాయిగుడెంలోనకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులకు పూర్తి పరిహారం చెల్లించాలని కంపెనీ ప్రతినిధులను మంత్రి సీతక్క ఆదేశించారు. ఈ పక్షంలో కంపెనీని బ్లాక్ లిస్టులో పెట్టి, క్రిమినల్ చర్యలు చేపడుతామని హెచ్చరించారు. విత్తన కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, ములుగు జిల్లా కలెక్టర్ దివాకరా, పలువురు వ్యవసాయ శాఖ అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా పలు సీడ్ కంపెనీల తీరు పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులను సమన్వయం చేసి నకిలీ విత్తనాలతో నష్టపోయిన పంటలను, రైతులను వివరాలను సేకరించి అనుగుణంగా రైతులకు కంపెనీల ద్వారా నష్టపరిహారం చెల్లించాలని జిల్లా కలెక్టర్కు మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. నకిలీ విత్తనాలను సరఫరా చేసే సహించేది లేదని క్రిమినల్ కేసులు నమోదు చేసి జైల్లో వేస్తామని మంత్రి సీతక్క హెచ్చరించారు.



## కర్రెగుట్టల ఎదురు కాల్పులలో మావోయిస్టు మృతి

*ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,*

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని ఏటూరు గ్రామంలో విషాదం నెలకొంది. కర్రెగుట్టల అడవుల్లో మావోయిస్టుల ఏరివేతకు కొనసాగిస్తున్న క్యాబింగ్ లో భాగంగా జరిగిన ఎదురుకాల్పులలో ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని ఏటూరు గ్రామానికి చెందిన సాధనపల్లి చందు !! రవి (24) మృతి చెందిన ఘటన గ్రామంలో విషాదాన్ని నింపింది. అతడు మావోయిస్టు పార్టీలో దళానికి డాక్టర్, టీం కమాండర్, టాప్ లీడర్ దామోదర్ కి అత్యంత సమీపంగా కీలక బాధ్యతలు నిర్వహించినట్లు వినికిడి. భద్రాచలం ప్రాంతంలో ల్యాబ్ టెక్నీషియన్ గా పని పనిచేస్తూ.. మావోయిస్టు భావాజాలానికి ఆకర్షితుడే రెండు సంవత్సరాల క్రితం ఉద్యమంలో చేరాడు. కర్రెగుట్టల ప్రాంతంలో గత వారం రోజుల క్రితం జరిగిన ఎదురుకాల్పుల్లో చందు మృతి చెందినట్టు సమాచారం. ఇంటర్మీడియట్ వరకు చదివిచందుపై ఎనిమిది లక్షల రివార్డు కూడా ఉన్నట్టు సమాచారం. చందు మృతి వార్త గ్రామాన్ని విషాదంలో ముంచింది. కుటుంబసభ్యులు, గ్రామస్థులు దుఃఖంలో మునిగిపోయారు. చందు భౌతికకాయాన్ని స్వగ్రామం ఏటూరులో అంత్యక్రియలు నిర్వహించేందుకు కుటుంబసభ్యులు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. చందు తల్లి అన్నపూర్ణ (55), తండ్రి లేటు వెంకటేశ్వర్లు దంపతులకు ఇద్దరు కుమారులు పెద్దవాడు రాజు, చిన్నవాడు చందు.

## పేదల ఆకలితీరుస్తున్న దిడ్డిశీనుమహ అన్నదానం,,,,,!!

### మహ అన్నదానం దాతలు సాయం,

### తెలంగాణా జిల్లాల వ్యాప్తంగా కదులుతున్న పేదలు

### కాటాపురం గ్రామస్తుడు ఉచిత అన్నదానంతో ప్రశంసలు .

### గురుదక్షిణ సేవాసంస్థ చేయుత ద్వార నిత్యన్నదానం

*తాడ్వాయి(ప్రభాతవార్త) (ఏప్రిల్ 15)*




పేదలకు ఉచితంగా అన్నదానం చేస్తూ సేవాభావం పొందుతున్నారు ఉచితంగా పేదలకు సేవాకార్యక్రమం తోసేవలను అందిస్తున్నారు. మండలంలోని కాటాపుంరం గ్రామస్తుడు దిడ్డిశీను భార్యా, భర్తలు దాతలు సమకూర్చిన సాయంతొ మహ అన్నదానం ఏర్పాటుచేశారు. హైద్రాబాదు తదీతర పట్టణాలలో ఉచితంగా పెదలకు అన్నదానం చేస్తూ వాళ్ల ఆకలిని తీసుస్తున్నారు. భార్య, భర్తలు బోజనం తయారు చేసీవడ్డిస్తున్నారు. ఈ అన్నదానంలో కడుపునిండా తృప్తిగా లోజనంచేసిన పేదలు దిడ్డిశీనుకృషినితలుచు కుంటున్నారు. అన్నదానంలో ప్రశంసలు అందుతున్నాయి. అంతేకాకుండా పలుజిల్లాలకు చెందిన ప్రజలు ఉద్యోగులు, యువకులు అభినందిస్తున్నారు రాష్టంలోనె కాటాపురంకు కీర్తి, ప్రతిష్టలు వస్తున్నాయి. ఉచితంగా మహ అన్నదానం చేయడం ఎంతో గొప్పవిషయం మని దిడ్డిశీనుసేవలను కొనియాడు తున్నారు. చిన్నవయస్సులోనె మహ అన్నదానం చేసి అందరి ప్రశంసలు పొందడం ఎంతొగొప్పని అంటున్నారు. జిల్లాకలెక్టర్లు, న్యాయవాదులే కాకుండా వివిద కేటగిరిలకు చెందిన ఉన్నతమైన వాళ్లు కూడ అభినందించడం విశేషంగా ఉంది. చిన్నతనంలోనె కష్టపడుతు కాటాపురంకు ఘనకీర్తులు వస్తున్నాయి. రాష్టవ్యాప్తంగా జిల్లాప్తంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు. అమెరికా, చైనాలో, రష్యాలో ఉంటున్న మడతలుగా ప్రజలు స్వరకష్టానికి వచ్చి, వెల్లుతున్నప్పుడు చూసి అభినందిస్తున్నారు .పొరుగు రాష్టాల్లో ఉన్నవాల్లు దిడ్డిశీను మహ ఉచిత అన్నదాన కార్యక్రమం తెలసిన వాళ్లు ప్రశంసిస్తున్నారు. ములుగు జిల్లాకు సుపరిచితులుగా ఉన్నటువంటి దిద్దిశ్రీనివాస్ దాతల సాయంతో ఉచిత అన్నదానం సేవలు అందిస్తున్నారు. అంటే మామూలు విషయాలు కాదని అంటుంన్నారు. బార్యబార్తలు ఇద్దరు కష్టపడి అన్నదానం చేస్తున్నారు. ఆర్థికంగా సాయం చేసేవారంతా దిడ్డిశ్రీను సేవలను అభినందిస్తున్నారు. గురుదక్షి ణ సేవాసంస్థ సాకారంతొ ఈనిత్య అన్నదానం జరుగుతున్నదని తెలిపారు.




## తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని విదేశీయులకు తాకట్టు పెట్టిన కాంగ్రెస్

### మిస్ వరల్డ్ పోటీదారుల కాళ్లు కడగడం ఏంటి ?

### టిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి

*ములుగు, మే 15, ప్రభాతవార్త :*



తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని విదేశీ మహిళల ముందు తాకట్టు పెట్టారని టిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు. మిస్ వరల్డ్ పోటీలకు వచ్చిన విదేశీ మహిళల కాళ్లు కడగడం ఏంటని, ఇది మన ఆడబిడ్డలకు అవమానకరమని ఆమె తెలిపారు. రాణి రుద్రమదేవి సమ్మక్క సారక్క లాంటి వీరవనితలు పుట్టిన గడ్డపై, తెలంగాణ మహిళల చేత విదేశీ అందగత్తెల కాళ్లు కడిగించి వారి మెప్పు పొందడం కోసమేనా అని అన్నారు. శివుని సన్నిధిలో అభిషేకాలు జరగాలే కానీ, విదేశీ మహిళ కాళ్లు కడగడం సరికాదనే తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేస్తామని చెప్పి, తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారని ఆమె విమర్శించారు. మంత్రి సీతక్కకు అందాల పోటీల మీద ఉన్న శ్రద్ధ రైతుల ధాన్యం కొనుగోలు లేదని బడే నాగజ్యోతి ఆరోపించారు.

## బైకు అదుపుతప్పి ఒకరు మృతి

*వెంకటాపూర్ (రామప్ప), మే 15, ప్రభాతవార్త :*

ప్రమాదవశాత్తు బైకు అదుపు తప్పి ఒకరు మృతి చెందిన విషాదకర సంఘటన ఎల్లారెడ్డిపల్లి నల్లగుంట గ్రామాల మధ్య గురువారం సాయంత్రం జరిగింది. ఈ విషాదకర సంఘటనలో వెంకటాపూర్ మండలంలోని జవహర్ నగర్ గ్రామానికి చెందిన పశుల ప్రశాంత్ (25) అక్కడికక్కడే మరణించాడు. ఎస్సై జక్కుల సతీష్ తెలిపిన ప్రకారం.., జవహర్ నగర్ గ్రామానికి చెందిన ప్రశాంత్ వెంకటేశ్వర్ల పల్లె గ్రామంలో ఓ వివాహ వేడుకలకు హాజరై తిరుగు ప్రయాణంలో ఇంటికి వస్తుండగా బైక్ అదుపుతప్పి వ్యవసాయ భూముల్లోకి వెళ్లి గాయాలపై మరణించాడు.

## సరిహద్దుల్లో టేకు కలప పట్టివేత

### చత్తీస్గడ్ సరిహద్దు అడవుల్లో చెలరేగుతున్న దొంగలు

*ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం)ప్రభాత వార్త,*

వెంకటాపురం ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని సూరవీడు బీటు, ఎదిర సెక్షన్ అడవుల్లో స్మగ్లర్లు అక్రమంగా తరలించేందుకు సిద్ధం చేసిన 10 టేకు దుంగలను వెంకటాపురం ఫారెస్ట్ అధికారులు చాకచక్యంగా పట్టుకున్నారు. వెంకటాపురం ఫారెస్ట్ రేంజ్ అధికారి వంశీకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. విశ్వసనీయ సమాచారం ఆధారంగా సిబ్బందిని అప్రమత్తం చేసి స్మగ్లర్లపై ఆకస్మిక దాడులు నిర్వహించి 10 టేకు కర్రలను స్వాధీనం చేసుకొని వెంకటాపురం ఫారెస్ట్ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు. ఈ కలప విలువ సుమారుగా రూ.3 లక్షల 71 వేలుగా ఉంటుందని పేర్కొన్నారు. చత్తీస్గడ్ అడవుల్లో టేకు చెట్లను నరికి ముక్కలు చేసి తరలించేందుకు స్మగ్లర్లు సిద్ధం చేసారనే సమాచారం అందిన వెంటనే అధికారులు ఈ చర్యలు చేపట్టామన్నారు. ఈ దాడుల్లో ఎదిర సెక్షన్ ఆఫీసర్ జై సింగ్, సూరవీడు సౌత్ బీట్ ఆఫీసర్ స్వర్ణలత, సూరవీడు సెక్షన్ ఆఫీసర్ చంద్రమోహన్, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఈటెలపై అనుచిత వాక్యాలు చేస్తే నాలుక చీరేస్తాం

**ఈటెల ప్రజానాయకుడు.**

**ఖబర్దార్ జంగారెడ్డి**

**బిజెపి రాష్ట్ర నాయకుడు**

**ఎర్రబెల్లి ప్రదీప్ రావు**

*వరంగల్ కలెక్టరేట్ మే 15 ప్రభాతవార్త :*

ప్రజా నాయకుడు ఈటెల రాజేందర్ పై అనుచిత వాక్యాలు చేస్తే బిజెపి పార్టీ సైనికులు నిన్ను బయట తిరగనియర్ ఖబర్దార్ జగ్గారెడ్డి అని బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జగ్గారెడ్డికి సవాల్ విసిరారు. గురువారం ఓ సిటీ లోని ఎర్రబెల్లి ప్రదీప్ రావు క్యాంపు కార్యాలయంలో బిజెపి సీనియర్ నాయకులు మాజీ మేయర్ డాక్టర్ రాజేశ్వరరావు, మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాం నాయక్ గారు, మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, ఆరూరి రమేష్ గారు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ బిజెపి సీనియర్ నాయకులు కొరబోయిన రాజ యాదవ్, మంద ఐలయ్య గారు, నరహరి వేణుగోపాల్ రెడ్డి, వంగాల సమ్మిరెడ్డి గారు,కాళి ప్రసాద్ కుసుమ సతీష్ వన్నాల వెంకటరమణ, రత్నం సతీష్ మల్లాడి తిరుపతి రెడ్డి, అల్లం నాగరాజు లతో



కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈటెల రాజేందర్ అనే వ్యక్తి ప్రజల చేత 7 సార్లు ఎన్నుకోబడి జనం మెచ్చిన నాయకుడిగా నిలిచాడు, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అవినీతిని అక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తే ఆ యొక్క ప్రశ్నలకు జవాబు ఇవ్వలేక జగ్గారెడ్డి అనేటోడు పదవి కోసం విచ్చలవిడిగా నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నాడు, జగ్గారెడ్డి నీకు ఏమైనా బుద్ధి ఉందా గిరిదిది పదవి కోసం రేవంత్ రెడ్డి ని ఎన్ని మాటలు అన్నావో నీకు గుర్తుందా? అదే ఇప్పుడు పదవి కోసం రేవంత్ రెడ్డి మెప్పుకోసం ఇలాంటి వ్యాఖ్యలు మా నాయకుడి మీద చేస్తే నిన్ను బయట కూడా తిరగనీయకుండా చేస్తారు. మా భారతీయ జనతా పార్టీ సైనికులు.. ఖబర్దార్ జగ్గారెడ్డి దేశమంతా యుద్ధ వైపు చూస్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ సుందరి మణులకు కోసం ఏర్పాట్లు చేస్తున్నది, కానీ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో చిరు వ్యాపారుల వ్యాపార సముదాయాలను కాంగ్రెస్ పార్టీ ధ్వంసం చేస్తూ వారి పొట్ట గొడుతూ వారి ఉపాధిని సర్వనాశనం చేస్తున్నది ఈ కాంగ్రెస్ పార్టీ, వారికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న ఇలాంటి పనులను ప్రోత్సహించరాదు. స్థానిక మంత్రి పట్టి పట్టనట్లుగా వ్యవహరిస్తూ ఏ మంత్రం చలనం లేకుండా నియోజకవర్గంలో పట్టించుకోకుండా మంత్రి పదవిని, పోలీస్ బలగాలని ఉపయోగించుకుంటూ వారి సొంత పనులకు వాడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాజీ మేయర్ డాక్టర్ రాజేశ్వరరావు, మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాం నాయక్ గారు, మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, ఆరూరి రమేష్ గారు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ బిజెపి సీనియర్ నాయకులు కొరబోయిన రాజ యాదవ్, మంద ఐలయ్య గారు, నరహరి వేణుగోపాల్ రెడ్డి, వంగాల సమ్మిరెడ్డి గారు,కాళి ప్రసాద్ కుసుమ సతీష్ వన్నాల వెంకటరమణ, రత్నం సతీష్ షా,తాబేటి వెంకట్ గౌడ్ మల్లాడి తిరుపతి రెడ్డి గారు, అల్లం నాగరాజు ఓబీసీ మోర్చా, జిల్లా అధ్యక్షుడు కందిమల్ల మహేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఏటూర్‌నాగారం వార్త

## దళిత మహిళను కులం పేరుతో దూషించిన వ్యక్తిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**ఎంఎస్పి రాష్ట్ర నాయకులు ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యులు బిర్రు మహేందర్ మాదిగ.**

*పర్వతగిరి/వరంగల్ కలెక్టరేట్ మే 15 ప్రభాతవార్త:*

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన దళిత మహిళను కులం పేరుతో దూషించిన సూరినేని విజయ రామారావు పై వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యులు బిర్రు మహేందర్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పర్వతగిరి మండల కేంద్రంలో స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు బాధ్యత మహిళా కుటుంబ సభ్యులతో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మహేందర్ మాదిగ మాట్లాడుతూ... గత నెల 30 న కల్లెడ గ్రామంలోని మాదిగ కులానికి చెందిన వేల్పుకొండ స్వరూప తనకున్న పశువులను మేత కొరకు బయటికి తీసుకొని వెళ్ళింది. అక్కడ నూరుపిడి చేసిన వరిగడ్డి కొంచెం తీసుకొని వస్తున్న క్రమంలో అదే గ్రామానికి చెందిన సూరినేని విజయరావు స్వరూప ను మహిళా అని చూడకుండా మాదిగ లంజముండ అని, పరుష పదాలను వాడుతూ... బూతు పురాణాలను చదువుతూ అవిశానికి లోనై, చెప్పరాని మాటలు తిడుతూ, కొట్టడానికి మీద మీదికి పోవడం దురాహంకారానికి నిదర్శనం అన్నారు. బాధిత మహిళా దళిత స్వరూప భయానికి లోనై, అప్రమత్తమై ఇంటికి చేరుకొని జరిగిన సంఘటన ఉద్దాంతాన్ని తన భర్తకు చెప్పి, స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. వెంటనే స్పందించిన పోలీస్ అధికారులు సంఘటన స్థలానికి వెళ్లి విచారణ జరిపగా, వెలమ దొర సూర్నేని విజయరామారావు దళిత మహిళ స్వరూపము తిట్టింది వాస్తవమేనని సాక్ష్యం చెప్పినప్పటికీ, నిందితుడు విజయరామారావు పై పోలీసులు రెండు వారాల పైబడినప్పటికీ కేసు నమోదు చేయకపోవడం పోలీసుల నిర్లక్ష్యానికి నిదర్శనం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు సూరినేని విజయ రావు పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సంబంధిత ఏసిపి, సిఐ ఎస్ఐ లు దళిత మహిళ పైన కులం పేరుతో దూషించి అసభ్య పదజాలాలు వాడిన సూరినేని విజయరావు పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో మండలంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎంఎస్పి జిల్లా నాయకులు మాసాని గోపాల్ జిల్లా ధర్మయ్య మాదిగ దాసరి లక్ష్మయ్య మాదిగ తక్కలపల్లి కుమారస్వామి మాదిగ వేల్పుగొండ కుమారస్వామి మాదిగ బాధితురాలు వేల్పుకొండ స్వరూప తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదవశాత్తు నిప్పంటుకొని చెలరేగుతున్న అగ్ని

**భయంతో గురవుతున్న దాట్ల గ్రామ ప్రజలు**

*దంతాలపల్లి మే 15 ప్రభాతవార్త*



మండలంలోని దాట్ల గ్రామంలో గురువారం రాత్రి భయంకరంగా ఈదురు గాలులు ఉరుములతో కూడిన వాన బీభత్సం సృష్టించింది. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు దాట్ల గ్రామంలోనికొత్త బజార్ చివరలో ఉన్న జమయ్యేల్ చెట్లు లో మంటలు చెలరేగాయి. ఎటు నుంచి ఎటు నీపట్టుకోని ఏమవుతుందోనని గ్రామ ప్రజలు భయందోళనకు గురయ్యారు... అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు కోసం ఎదురుచూపులు చూస్తున్న గ్రామ ప్రజలు.

## హేమా చలునికి తెప్పోత్సవం కమలాపురం గ్రామస్తుల అన్నదానం.

*మంగపేట మే15, ప్రభాత వార్త.*

శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉ.8గంచతుస్థానార్చన హయగ్రీవసహస్రనామస్తోత్ర పారాయణం .ఉ.10గం..ఎద్దుముక్కు అంజనీయస్వామి వారికి అభిషేకం.సా..6గం.. తెప్పోత్సవం.దోపోత్సవం.ఈరోజు ఈ కార్యక్రమంలో పాల్గొన్న దేవస్థానం కార్యనిర్వహణాధికారి అలయ ఉత్సవ కమిటీ చైర్మన్, సభ్యులు.అలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## యాదగిరిగుట్టలో ప్రపంచ సుందరీమణుల పర్యటన వివరాలు ఇలా ఉన్నాయి

*యాదగిరిగుట్ట మే 15 ప్రభాతవార్త:*

:5:40 నిమిషాలకు లక్ష్మీ నరసింహ స్వామి వారి కొండపైకి చేరుకున్నారు.5:48 నిమిషాలకు బ్యాటరీ వెహికల్స్ లో ఆలయం వద్దకు చేరుకున్నారు.5:50 నిమిషాలకు అఖండ దీపారాధన వద్దకు చేరుకున్నారు.5:51 నిమిషాలకు అఖండ దీపంలో నూనె పోసి దీపం వెలిగించారు. 5:55 నిమిషాలకు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయం ప్రకారం కోలాటం నృత్యాలు భరతనాట్యాలతో స్వాగతం పలకగా తూర్పు రాజగోపురం వద్దకు బయలుదేరారు.5:57 నిమిషాలకు తూర్పు రాజగోపురం చేరుకొని అక్కడ ఏర్పాటుచేసిన స్టేజిపై ఎక్కి స్వామి వారి బంగారు గోపురాన్ని తిలకిస్తూ ఫోటోలు దిగారు.6:02 నిమిషాలకు తిరిగి తూర్పు రాజగోపురం వద్దకు చేరుకున్నారు.6:06 నిమిషాలకు త్రితల రాజగోపురం గుండా ఆలయంలోకి చేరుకున్నారు.6:09 నిమిషాలకు క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు.6:11 నిమిషాలకు ఆలయ అర్చకులు ఆలయ సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు.6:12 నిమిషాలకు స్వామివారి ధ్వజస్తంభాని ఒక్కొక్కరుగా దర్శించుకుని నమస్కరించుకున్నారు.6: 14 నిమిషాలకు స్వామివారి ప్రధాన గర్భాలయంలో స్వయంభు లక్ష్మీ నరసింహస్వామి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.6:24 నిమిషాలకు అమ్మవారిని దర్శించుకున్నారు.6:28 నిమిషాలకు ఆలయ ముఖ మండపంలో ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం నిర్వహించగా ఆలయ ప్రధాన అర్చకులు నల్లందిగల్ లక్ష్మీ నరసింహాచార్యులు ఆశీర్వచనం చేశారు.6:29 నిమిషాలకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి .ఆలయ డిఈఓ భాస్కరాచార్యులు. ఏఈఓ రఘు. ఏఈఓ రమేష్ బాబు. స్వామివారి జ్ఞాపకాలు ప్రసాదాలను అందజేశారు.6:36 నిమిషాలకు ఆలయ ప్రాకార మండపాలు కృష్ణశిల కళా ఆకృతులు చూస్తూ ఫోటోలు దిగారు.6:47 నిమిషాలకు పశ్చిమ రాజగోపురం గుండా ఆలయం బయటకు వచ్చారు.వేంచేపు మండపం వద్ద ఫోటోలు దిగారు.6:54 నిమిషాలకు ఉత్తర రాజగోపురం ముందు కోలాటం కళాకారులతో సుందరీమణులు కోలాటం ఆడారు.6:56 నిమిషాలకు బ్యాటరీ వెహికల్స్ లో ఆలయ గెస్ట్ హౌస్ కి చేరుకున్నారు.7:16 నిమిషాలకు తిరుగు ప్రయాణం చేశారు.



## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా**

*రఘునాథపల్లి, మే 15 ప్రభాతవార్త:*



ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సూచించారు. గురువారం, జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి, కుర్చపల్లి గ్రామ పంచాయతీల్లో గల ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా సందర్శించి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సంబంధిత రిజిస్టర్‌లను, ఓపీఎంఎస్‌లో నమోదు చేసే ధాన్యం కొనుగోళ్లు, రైతుల వివరాలను, కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తేమశాతం, బరువు కొలిచే విధానం, రికార్డుల నిర్వహణ, రశీదుల జారీ గురించి కేంద్రాల నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియలో వేగం పెంచాలన్నారు. ధాన్యం బస్తాలను లారీల్లో వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. ఎలాంటి అలసత్వం వహించరాదన్నారు. ఓపీఎంఎస్ లో రైతులు, ధాన్యం కొనుగోళ్ల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని తెలిపారు. ఈకేంద్రాల తనిఖీలో కలెక్టర్ వెంట తహసీల్దార్ మోసిన్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దడమే పార్టీ లక్ష్యం

*రఘునాథపల్లి, మే 15 ప్రభాతవార్త :*



కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా పరిశీలకులు అద్దంకి దయాకర్ అన్నారు. గురువారం మండలంలోని నిడిగొండ గ్రామంలో సత్యసాయి కన్వెన్షన్‌లో జనగామ జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మూరు ప్రతాపరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిగా అద్దంకి దయాకర్ విచ్చేసి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మంచి యువకులు, మహిళలు, ముందుకు రావాలని, కార్యకర్తల సహకారంతోనే పదవులు అనుభవిస్తున్నాము అందుకే పార్టీ మీ దగ్గరికి వస్తుందని, పార్టీ సంస్థాగత నిర్మాణం కోసం కార్యకర్తలను నాయకులుగా తయారు చేయడమే పార్టీ ఉద్దేశం అని చాటి చెప్పారు. కడియం శ్రీహరి లాంటి వాళ్లు కాంగ్రెస్‌పార్టీ లోకి ఎందుకొచ్చారో కెసిఆర్ ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. కేసిఆర్ కన్నా కడియం శ్రీహరి ఉమ్మడి జిల్లాలో సీనియర్ నాయకుడు అని కొనియాడారు. దేశానికి స్వాతంత్రం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ, తెలంగాణరాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్‌పార్టీ అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కమలం, గులాబి రెండు ఒక్కటే.. బిజేపికి అమ్ముడుపోయు ఎనమిది సీట్లొచ్చిన బిఆర్ఎస్, బిజేపికి ఎనమిది ఎంపీలు ఎలా వచ్చాయి ప్రజలందరూ గమనిస్తున్నారని ఎద్దేవాచేశారు. బిజేపినే బిసిలకు చట్టసభలకు రిజర్వేషన్లు లేకుండా చేసిందని నలబై రెండు శాతం సిఎం రేవంత్ రెడ్డి బిసిలకు ఇస్తున్నాడు. ఎస్సీ వర్గీకరణ చేసిన ఘనత రేవంత్‌రెడ్డిది అని అన్నారు. ఆరు గ్యారెంటీలతో పాటు వైద్య,విద్య ఉచితంగా అందించే విధంగా రేవంత్‌రెడ్డి విశేషంగా కృషి చేస్తున్నాడన్నారు. ఒక దళితున్ని ఉపముఖ్యమంత్రి ని చేసిన ఘనత కాంగ్రెస్ ది అని, వచ్చే సంస్థాగత ఎన్నికలలో ఉమ్మడి వరంగల్ మొత్తం కాంగ్రెస్ జెండా ఎగరాలె అని పిలుపునిచ్చారు.

## కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఒకేషనల్ కోర్సు

*నర్మెట, మే 15 ప్రభాతవార్త :*

నర్మెట మండలంలోని కస్తూర్భాబాలికల విద్యాలయంలో 2025-26సంవత్సరానికి గాను పాఠశాల అభివృద్ధిలో భాగంగా ఇంటర్మీడియట్ ఒకేషనల్ ఎంపీ హెచ్ డబ్ల్యు కోర్సును ప్రారంభిస్తున్నట్లు ప్రత్యేక అధికారి బైరోజు రజిత గురువారం తెలిపారు. పరిమితంగా 40సీట్లు మాత్రమే ఉన్నందున ఆసక్తి కలిగిన పదో తరగతి ఉత్తీర్ణులైన బాలికలు పాఠశాలలో దరఖాస్తులు చేసుకోవాలని ఆమె తెలిపారు. వివరాల కోసం 99494 12546ను సంప్రదించాలని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

# నా ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమే

**- పార్టీకోసం పనిచేసే ప్రతీ ఒక్కరికి అవకాశాలు వస్తాయి**

**- సమర్థులను ఎంపికచేసి బలమైన నాయకత్వం తయారుచేయాలి**

**- పార్టీ బలోపేతంపైనే ప్రత్యేక దృష్టి**

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

*రఘునాథపల్లి, మే 15 ప్రభాతవార్త :*




కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజలపార్టీ అని, పార్టీ కోసం పని చేసే ప్రతీఒక్కరికీ తప్పకుండా అవకాశాలు వస్తాయని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ సమర్థులను ఎంపికచేసి బలమైన నాయకత్వాన్ని తయారుచేయాలని, నాయకత్వ పరంగా పార్టీని బలోపేతం చేయడమే తనకు ముఖ్యం అన్నారు. పదవుల గురించి నాకు ప్రత్యేక అభిరుచులు ఆలోచనలు ఏమీ లేవన్నారు. పదవులకు సీనియార్టితోపాటు సమర్థత కలిగిన అర్హులకు పదవులు అందచేయాలని, పనిచేసే వారికే అవకాశాలు వస్తాయని పైరవీలు ఉండవని స్పష్టంచేశారు. నా ఏజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమేనని, నియోజకవర్గంలో నీటిపారుదులతోపాటు విద్యా, వైద్యం ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో అనేక రిజర్వాయర్లు, అనేక పంట కాల్వలు ఉన్నాయని, రానున్న రోజుల్లో ప్రతి ఎకరానికి, ప్రతి గ్రామానికి సాగునీరు అందించే బాధ్యత నాది అన్నారు.రానున్న రోజుల్లో నియోజకవర్గంలో ఆయకట్టు పెరిగి ధాన్యం దిగుబడి మరింత పెరుగుతుందని,ఘనపూర్ రిజర్వాయర్ నుండి నవాబుపేట ప్రధాన కాలువ సిసి లైనింగ్ ఏర్పాటుకు 148కోట్లు మంజూరు.అశ్వరావుపల్లి కుడికాలువ ద్వారా రఘునాథపల్లి, లింగాలగణపురం మండలాలకు సాగునీరు అందించే ప్రయత్నం చేయడం జరుగుతుందన్నారు. చిల్పూర్, వేలేరు మండలలోని ఎగువ ప్రాంతాలకు మల్లన్న గండి ఎత్తిపోతలకు 104కోట్లు మంజూరు తెచ్చుకున్నాం అన్నారు.జూలైలోపు మల్లన్న గండి ఎత్తిపోతల పనులు పూర్తిచేసి ఎగువ ప్రాంతాలకు సాగునీరు అందింస్తామన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాలకు గోదావరి జిల్లాలను ప్రతి ఎకరానికి ప్రతి గ్రామానికి అందజేస్తామని తెలిపారు.అదేవిధంగా ఘనపూర్ నియోజకవర్గనికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను తీసుకురావడం జరిగిందని,ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ ఆఫీసెస్ కాంప్లెక్స్‌ను నిర్మించుకోబోతున్నామన్నారు. బీఆర్ఎస్ పదేండ్ల పరిపాలనలో ఒక్కఇల్లు కూడా ఇవ్వలేదు,త్వరలోనే మరో వేయికి పైగా ఇందిరమ్మ ఇండ్లు రాబోతున్నాయని, మొదటి జాబితాలో ఇందిరమ్మ ఇండ్లురాని అర్హులకు రెండవ జాబితాలో ఇప్పింఏ బాధ్యత నాది అన్నారు. పార్టీ బలంగా ఉంటేనే ప్రతి ఒక్కరికి బ్రతుకుదేరువు ఉంటుందని,ఎవరైతే ప్రభుత్వంపైన అసత్య ప్రచారాలు చేస్తున్నారో వాటిని తిప్పికొట్టాలన్నారు. ఎవరైతే ప్రజల్లో ఉంటూ ప్రజల మన్ననాలు పొందుతారో వారికి నా పూర్తి సహకారం, మద్దతు ఉంటుందన్నారు. కలిసి కాంగ్రెస్‌పార్టీని మనం కాపాడుకుంటే పార్టీ మనలను కాపాడుతుందని, అందరం కలిసి సమన్వయంతో పనిచేసి గ్రామాలను, మండలాలను అభివృద్ధి చేసుకుందామన్నారు. నియోజకవర్గ ప్రజలకు 24గంటలు అందుబాటులో ఉంటానని, ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తనవద్దకు రావాలని తెలియచేశారు.

# భారత రాజ్యాంగ రక్షణ కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యం

**- ఎంపీ కడియం కావ్య**

*రఘునాథపల్లి, మే 15 ప్రభాతవార్త :*




భారత రాజ్యాంగ రక్షణ కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యమని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. గురువారం రఘునాథపల్లి మండలం నిడిగొండలోని సత్యసాయి కన్వెన్షన్ హాల్లో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత, నిర్మాణ సన్నాహాక సమావేశానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జనగామ జిల్లా పిసిసి పరిశీలకులు, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, లింగం యాదవ్, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ అహ్మద్, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథి కడియం కావ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగ రక్షణ కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య అన్నారు. కాంగ్రెస్ శ్రేణులు అంతా రాహుల్ గాంధీ సైనికులే కాదని, మీరంతా దేశ సైనికుల్లా రాజ్యంగాన్ని రక్షించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉంటేనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనన్నారు. పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందన్నారు.ఎంతసేపు బిజెపి దేశాన్ని కాపాడుతాం, దేశానికి రక్షణగా ఉంటామని చెప్తూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేతిలో ప్రధాని మోదీ కీలు బొమ్మలా మారారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వరంగల్‌ను రాష్ట్ర రెండోవ రాజాధాని చేస్తున్నారని అందుకు సంబంధించి వరంగల్ నగర అభివృద్ధికి 6వేల కోట్లు మంజూరు ఇచ్చారని తెలిపారు. ఇప్పటికే వరంగల్‌లో స్మార్ట్ సిటీ ప్రాజెక్టు, భూగర్భ డ్రైనేజీ, రింగ్ రోడ్డు, కాళోజీ కళాక్షేత్రం, మామునూరు ఎయిర్ పోర్ట్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు వంటి పనులు వేంగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఒక్క ఏడాదిలోనే వేయి కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్న ఘనత శాసనసభ్యులు కడియం శ్రీహరి కే దక్కుతుందన్నారు. మన మంతా ఒక కుటుంబ సభ్యులుగా కలిసికట్టుగా ఉండి పార్టీని మరింత బలోపేతం చేసుకోవాలి అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే ధ్యేయంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్, రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రతినిధులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, పీఏసీఎస్ చైర్మన్లు, దేవాలయ కమిటీ చైర్మన్లు, సమన్వయ కమిటీ సభ్యులు, మాజీ జడ్పిటిసిలు, ఎంపిపిలు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రటి ఎండలో వృద్ధ దపంతులకు కల్నల్ మాచర్ల సాయం..!

**- సంతోషంలో వృద్ధులు**

*జనగామ, మే 15 ప్రభాతవార్త :*



అసలే మిట్ట మధ్యాహ్నం సమయం... సుమారు ఒంటిగంట.. భగభగ మండుతున్న సూర్యుడు...అలాంటి ఎండవేడిమిలో ఓ వృద్ధ దంపతులు జనగామ ఫ్లై ఓవర్ పై నడుచుకుంటూ వెళుతున్నారు.. ఇంతలోనే జనగామకు చెందిన ప్రముఖ డాక్టర్ మాజీ సైనికుడు కల్నల్ భిక్షపతి కారు ఆ వృద్ధుల వద్ద ఆగింది... చక చక కారు దిగిన డాక్టర్ కల్నల్ భిక్షపతి ఆ ఎండవేడిమిలో ఫ్లై ఓవర్‌పై వృద్ధుల నడకను చూసి చలించిన తాను తన కారులో వృద్ధులను ఎక్కించుకొని వారు ఎటు వెళ్లాలో అని అడుగుతూ వారి గమ్యస్థానమైన బస్టాండ్ వైపు ఆ వృద్ధులను తీసుకెళ్లాడు.. ఈ హఠాత్పారిణామానికి ఆ వృద్ధుల సంతోషానికి అవధులు లేవు.. కాగా, ఈ దృశ్యాన్ని చూసిన పలువురు కల్నల్ భిక్షపతిని అభినందించారు.

# ఉపాధ్యాయులు బోధన నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి

**రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి ఉపాధ్యాయుల శిక్షణ**

**శిబిరానికి హాజరైన మంత్రి.**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకొని ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన విద్య బోధించాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ తెలిపారు. గురువారం వరంగల్ లోని బిర్లా ఓపెన్ మైండ్ ఇంటర్నేషనల్ హైస్కూల్లో జిల్లాలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షత కార్యక్రమంలో భాగంగా మూడవరోజు మంత్రి శ్రీమతి కొండ సురేఖ, కలెక్టర్ డాక్టర్ సత్యసారదాలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీమతి కొండ సురేఖ మాట్లాడుతూ అన్నిటికన్నా గొప్పదానం విద్యాదానం అని, సమాజంలో ఉపాధ్యాయుల పట్ల గౌరవం ఉందని ఉపాధ్యాయులు చెప్పిన మాటలు విద్యార్థులను ప్రభావితం చేస్తాయన్నారు. విద్యార్థులకు వారి స్థాయికి అనుగుణంగా వారిలో ఆసక్తిని పెంపొందించే విధంగా బోధించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. శిక్షణలు నేర్చుకున్న నైపుణ్యాలను తరగతి గదిలో విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దడానికి దోహదపడేలా చూడాలన్నారు. విద్యాబోధనే కాకుండా క్రీడలలో కూడా విద్యార్థుల నైపుణ్యాలను వెలికి తీసి వారిని రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ క్రీడాకాలుగా తయారు చేయాలన్నారు. తమ ప్రభుత్వం మాత్రం విద్య వ్యవస్థకు పెద్దపీట వేస్తుందని, విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో నాణ్యమైన విద్యను అందించేలా చర్యలు చేపడుతోందని అన్నారు. విద్యార్థుల వసతి గృహాల డైట్ ఛార్జీలు, కాస్మోటిక్ ఛార్జీల పెంచిందని అన్నారు. కుల మతాలకతీతంగా అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించుటకు ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ లను ఏర్పాటు చేస్తున్నట్లు అందులో భాగంగా ఉర్స్ కరిమాబాద్ లో ఏర్పాటు చేస్తున్నామన్నారు. హైద్రాబాద్ లో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి యువతకు నైపుణ్య శిక్ష ఇస్తున్నామని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఉపాధ్యాయులకు రాష్ట్రవ్యాప్తంగా ఐదు రోజులపాటు శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు బోధించే పద్ధతులను మెరుచుకుపరుచుకోవాలని నూతన గీతికతలను ఉపయోగించి విద్యార్థుల అవసరాలకనుగుణంగా బోధన పద్ధతులను మార్చుకోవాలన్నారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తే విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధి సాధిస్తారని మంచి ఫలితాలు వస్తాయన్నారు. విద్యార్థుల పురోగతిని అంచనా వేసి వారిలో నైపుణ్యాలను మెరుగుపరచాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుజన్ తేజ అసిస్టెంట్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు సెంటర్ ఇన్చార్జ్ వెంకటేశ్వరరావు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# మే 20న జరిగే దేశావ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి**

*వరంగల్ బ్యూరో , ప్రభాత వార్త*

ఈనెల 20న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మిక కర్షకులతో పాటు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని శ్రామిక వర్గాల పోరాట స్ఫూర్తిని ఎలుగెత్తి చాటుదామని సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి పిలుపునిచ్చారు. గురువారం ఖిలా వరంగల్ ఛమాన్ సెంటర్, శివనగర్ గోడౌన్ కేంద్రాలలో "మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ "వాల్ పోస్టర్స్" ఆవిష్కరించడం జరిగింది. ఈసందర్భంగా చిర్ర సూరి మాట్లాడుతూ గత 11 సంవత్సరాల బీజేపీ ప్రభుత్వ పాలనలో కార్మిక, కర్షకుల జీవన ప్రమాణాలు పడిపోయాయన్నారు. అన్ని రకాల నిత్యవసర వస్తువుల ధరలు పెంచిన ప్రభుత్వాలు శ్రామికులకు తగిన వేతనాలు పెంచకపోవడంతో ఆర్థిక పరమైన అవస్థలను ఎదుర్కొంటూ, దుర్భరమైన జీవితాలను గడపాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు ఉద్యోగ, ఉపాధి, ఆరోగ్య భద్రత కరువైందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు కార్మిక, కర్షక లోకానికి ఇచ్చిన హామీలన్నింటినీ చిత్తశుద్ధితో అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాడని ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు స్వస్తి పలికి ,కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనాలు అందించాలని, రైతులు పండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర గ్యారెంటీ చట్టాన్ని తీసుకురావాలని, పనిగంటల పెంపుదలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, విద్యార్థులు, మేధావులు అన్ని వర్గాల ప్రజలు క్రియాశీలక భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్‌జిల్లా నాయకులు మైదంపాణి, అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఎ.ఐ.యు.కె.ఎస్) మరియు ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ( టి.యు.సి.ఐ) జిల్లా నాయకులు సాబీరీకాని మోహన్, నర్సయ్య ,ఏలియా, వెంకన్న, మధు, మహేందర్, ప్రశాంత్, వెంకటేష్, రాజేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# కబడ్డీ క్రీడోత్సవాల కరపత్ర ఆవిష్కరణ

*భీమదేవరపల్లి మే 15 ప్రభాతవార్త:*

గాంధీనగర్ గ్రామంలో కబడ్డీ క్రీడోత్సవాల కరపత్రం అంబేద్కర్ పొదుపు సంఘంసంఘ సభ్యులు ఆవిష్కరించారు. గురువారం రోజున గాంధీ నగర్ అంబేద్కర్ పొదుపు సంఘం ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించిన అనంతరం సంఘ సభ్యులు మాట్లాడుతూ యువతలో కబడ్డీ క్రీడను ప్రోత్సహించేందుకు క్రీడోత్సవాల ఈనెల 23, 24, 25, తేదీలలో నిర్వహిస్తున్నామని తెలిపారు. నేటి యువత ప్రభుత్వ నిషేధిత పదార్థాలకు, మద్యానికి బానిసై, అసాంఘిక కార్యక్రమాలు ఆకర్షితమై యువత పెడిదోవ పట్టే క్రమంలో క్రీడలు నిర్వహించడం క్రీడల వైపు దృష్టి మళ్లించడం ద్వారా నూతన ఉత్తేజాన్న యువతలో నింపాలనే ఉద్దేశంతో క్రీడలు నిర్వహిస్తున్నామని అన్నారు. క్రీడోత్సవంలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 20వేల రూపాయలు రెండవ బహుమతిగా 15000 రూపాయలు మూడో బహుమతిగా 10 వేల రూపాయలు నాలుగో బహుమతిగా 5000 రూపాయలతో ప్రోత్సాహక బహుమతులు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి రాజయ్య తాళ్లపల్లి కుమారస్వామి ప్రసాద్ అశోక్ ప్రభాకర్ చిరంజీవి మంద మహేందర్ తాళ్లపల్లి ప్రభుదాస్ గడ్డం కనకదారి గడ్డం శివ కుక్కల ఓదెలు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## గంజాయి. గుట్కా మత్తు పానీయాల పై పోకస్ చెయ్యాలి...

**పోలీస్ స్టేషన్ తనిఖీలో కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి.**

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల స్థానిక పోలీసు స్టేష కి కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి నూతంగా భాద్యతలు తిసుకున్న సందర్భంగా మండల కేంద్రానికి వచ్చి గురువారం సందర్శించారు ఈ సందర్భంగా వారు పోలీస్ అధికారులతో మాట్లాడుతూ నిషేధిత గుట్కాలు గంజాయి అంబర్ పొట్లాలు ఇతర మత్తు పానీయాలపై ఫోకస్ చేయాలని అదేవిధంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన రికార్డులను పరిశీలించారు వారితో పాటు సీఐ పులి రమేష్ ఎస్సై ప్రవీణ్ కుమార్. మరియు పోలీస్ సిబ్బంది ఉన్నారు.






## ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చెయ్యాలి

## జిల్లా కలెక్టర్ ప్రావిణ్య...

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండలములో ని విర నారాయణ పూర్ గ్రామానికిగురువారం రోజున జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గురువారము రోజున గ్రామానికి వచ్చిన సందర్భంగా ప్రజలు కలెక్టర్ గారికి స్వాగతం పలికారు గ్రామన్ని ప్రాజెక్టు



పాయిలెట్ కింద సాక్షన్ అయిన సందర్భంగా సంధర్శించి హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీన్య ఈ సందర్భంగా మాట్లాడారు వారు మాట్లాడుతూ. 95 ఇండ్ల సాంక్షన్ కాగ 33 ఇండ్లు వివిధ రకాలుగా పిల్లర్స్ రంధ్రాలు ఏర్పాటు చేసి కొన్ని పిల్లర్స్ మొదటి దశాలలో వున్నాయని. 33 లొ ముగ్గురికి మొదటి దప అమోంట్ వారి ఖాతాలలో జమయ్యాయని అన్నారు మిగితా లబ్ధి దారులు సకాలములో ఇండ్లను కట్టుకోవాలని సుశించారు . వానాకాలం మొదలు కాకా ముందే పూర్తి చేసుకోవాలని ఈ సందర్భంగా వారు తెలిపారుఈ కార్యక్రమములో ఎంపిడిఓ ఎన్ విజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పుల్లూరి శ్రీధర్ రావు. డా:రమేష్ బాబు మొదలగువారు ఉన్నారు.

## ముగిసిన శిక్షణ శిబిరం

*భీమదేవరపల్లి మే 15 ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యార్థులకు చేపట్టిన వేసవి శిక్షణ తరగతులు ముగిసినాయి. గురువారం రోజున కొత్తకొండ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వేసవి శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి సునీత రాణి హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ ఓమోజియా యునైటెడ్ యంగ్ స్టార్స్ అసోసియేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస్ శిక్షణ తరగతులు ప్రత్యేక ఆకర్షణీయంగా నిలిచాయని అన్నారు. అనంతరం విద్యార్థులకు ధ్రువపత్రాలు, వేసవి శిబిరం నిర్మాణంలో సేవలు గుర్తించి అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ కూర్డింగ్ సభ్యులు హుస్సేన్ భాష వంశీ సుష్మ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీకాంత్ శ్రీనివాస్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు






## న్యాయవాదుల గుమస్తా సంఘం ఎన్నిక

*జనగామ టౌన్, మే 15 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకోర్టు ప్రాంగణంలో న్యాయవాదుల గుమస్తా సంఘంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బైరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా వల్లూరి నరేష్, ప్రధాన కార్యదర్శిగా వేల్పుల మల్లేష్, సహకార్యదర్శిగా షాద శ్రవణ్, ఆర్గనైజర్‌గా బత్తుల రాంబాబు, కోశాధికారిగా మారబోయిన ఉపేందర్‌లను ఎన్నుకోగా, కార్యవర్గ సభ్యులుగా తోకల రమేష్, గూడెపు అశోక్, రాపాక ఆంజనేయులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు వల్లూరి నరేష్ మాట్లాడుతూ పోటీలేకుండా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఇలాగే పనిలో అందరం కలిసి ముందుకు వెళుతూ సమస్యలను కూడా పరిష్కరించుకుందామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఎండి కాజా పాషా, పుస్కూరి రఘు, ఏదునూరి పోచయ్య పాల్గొన్నారు.

## చౌడారం కస్తూర్బా పాఠశాలలో వేసవి వసతి శిక్షణ శిబిరం

*జనగామ రూరల్, మే 15 ప్రభాతవార్త :*




జనగామ మండలం చౌడారం గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో నిర్వహించే వేసవి వసతి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ డి.రాణి తెలిపారు. వేసవి వసతి శిక్షణ శిబిరములో స్పీడ్ మ్యాథ్స్, స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ స్కిల్స్, ఒకేషనల్ ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, యోగ, గేమ్స్, సింగింగ్, డాన్సింగ్‌లలో 15రోజుల శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ స్టేషనరీ కిట్స్ జీసీడీఓ గౌసియా బేగం డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కిట్స్‌లో చార్ట్స్, క్రాఫ్ట్ పేపర్స్, వాటర్ కలర్స్, స్కెచెస్, పెన్ పెన్సిల్స్ మొదలైన వాటిని సమ్మర్‌క్యాంప్‌లో వినియోగించుకోవడం కోసం విద్యార్థినిలకు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందచేత

*బచ్చన్నపేట, మే 15 ప్రభాతవార్త :*



బచ్చన్నపేట మండలంలోని చిన్నరామన్‌చర్ల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన రామగల్ల కార్నెల్ కుటుంబాన్ని గ్రామ మాజీ సర్పంచ్ పిన్నిటి కావ్యశ్రీ బాపురెడ్డి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆరు నెలలలో ఒకే కుటుంబంలో ముగ్గురు మరణించడంతో వారి కుటుంబంలో మనోధర్యాన్ని నింపాలని కోరుకుంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 25కిలోలు బియ్యం సాయంగా అందజేశారు. అదేవిధంగా గ్రామానికి చెందిన న్యాయవాది నక్క సిద్ధులు వేయి రూపాయలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లసిద్ధులు, నూనె ముంతల బాబు ,రామగల్ల రమేష్ , బ్రహ్మచారి , అంబేడ్కర్ యువజన సంఘ నాయకులు గాదెపాక దినేష్ , గొల్లూరి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## కనువిప్పు కలగని ఇసుకరాయుళ్లు

**- అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక దృష్టిసారించిన పోలీసులు**

*బచ్చన్నపేట, మే 15 ప్రభాతవార్త :*



బచ్చన్నపేట మండలంలో అక్రమ రవాణా చేస్తున్న ఇసుకాసురులపై పోలీస్ బాస్‌ల ఆదేశాల మేరకు గత మూడు నెలలుగా స్థానిక పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. మూడు నెలల్లో పలువురి ట్రాక్టర్లను సీజ్ చేసి కేసులు నమోదు చేసి స్థానిక తహసీల్దార్‌కు ఆర్‌టీఓ కు అప్పగిస్తున్నారు. అక్రమ రవాణాను ఉపేక్షించేది లేదని, బచ్చన్నపేట నుండి పోచన్న పేట, కొలన్‌పాక శివారు పరిధి వరకు గల వాగుపై అక్రమ రవాణాను నివారించేందుకుగాను ప్రత్యేక దృష్టి సారించామన్నారు. పోచన్నపేట శివారు వాగు నుండి కొలనుపాకకు చెందిన రెండుట్రాక్టర్‌లలో ఇసుక తరలిస్తుండగా పెట్రోలింగ్ లో భాగంగా పట్టుకొని సీజ్ చేశామన్నారు. ఒక్కో ట్రాక్టర్ పై ఆర్‌టీఓ కేసుల వల్ల దాదాపు 30 నుండి 60వేల వరకు ఖర్చులు వస్తున్నప్పటికీ ఇసుక దందా మానడం లేదని, ఆక్రమ ఇసుకాసూరులకు ఇకనైనా కనువిప్పు కలగాలని పోలీసులు వెల్లడించారు.

## మండలాధ్యక్షుడిగా వగలబోయిన యాదగిరినే కొనసాగించాలి

**-కాంగ్రెస్‌పార్టీ అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు**

*తరిగొప్పుల, మే 15 ప్రభాతవార్త :*

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా వగలబోయిన యాదగిరినే కొనసాగించాలని, తమపూర్తి మద్దతు ఆయనకే అని తెలుపుతూ, అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు మండల కేంద్రంలో గురువారం ఏకగ్రీవ తీర్మానం చేసి దాని ప్రతిని జిల్లా నాయకత్వానికి పంపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిన్నటి రోజున కొందరు స్వంత పార్టీ నాయకులు వారికి వారే సమావేశం ఏర్పాటు చేసుకొని మండలాధ్యక్షుడు యాదగిరి ఒంటెద్దు పోకడలకు పోతున్నాడని విమర్శించడం సమంజసం కాదని, ఈ అసత్య వాక్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అన్నిగ్రామాల సమూహమే మండలమని, స్థానికుడికే మండల అధ్యక్ష బాధ్యత అప్పగించాలనడంలో వారి స్వార్థ బుద్ధి స్పష్టంగా కనిపిస్తుందని మండిపడ్డారు. పార్టీ సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మండల అధ్యక్షుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని, ఇటువంటి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే అధిష్టానం చూస్తూ ఊరుకోదని అన్నారు. అనంతరం మండల అధ్యక్షుడు యాదగిరి మాట్లాడుతూ 2006 వ సంవత్సరం నుండి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషిచేస్తున్నానే తప్ప, తన స్వార్థ ప్రయోజనానికి ఏనాడు పార్టీని వాడుకోలేదన్నారు.పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటినుండి ఇప్పటి వరకు పార్టీ కుటుంబ సభ్యులందని సమన్వయ పర్చుకుంటూ మండలాభివృద్ధికే పనిచేస్తూ వస్తున్నానని, కొందరి కోవర్ట్ నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోకుండా,పార్టీ వ్యతిరేక విధానాలకు పాల్పడకుండా,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా అందరం కలిసి కట్టుగా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బృంగి శివ కుమార్, ఇంద్రారెడ్డి, మెర్గోజు నరహరి, బైకాని బాలరాజు, దామెర లూక, సాయిరెడ్డి, ఎర్రవెల్లి పోచయ్య,సుంకు అంజయ్య, అరుణ్ రెడ్డి, ఎడ్లనవీన్, అన్ని గ్రామశాఖల అధ్యక్షులు, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## దుర్గామాత ఉత్సవాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే

*రఘునాథపల్లి, మే 15 ప్రభాతవార్త :*



రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపూర్ గ్రామంలో దుర్గామాత ఉత్సవాలకు గురువారం స్టేషన్‌ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పాల్గొని నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని ప్రత్యేక పుజాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వై కుమార్ గౌడ్, మండల కో-ఆర్డినేటర్ ముసిపట్ల విజయ్, మండల సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ గవ్వని నాగేశ్వర్‌రావు, కొమురవెల్లి దేవస్థాన మాజీ డైరెక్టర్ కావటి రాజయ్య, మండల యూత్ అధ్యక్షులు దుబ్బాక హరీష్ గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి చెందిన సంఘటన వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామ శివారులో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన సమాచారం ప్రకారం.. జవహర్ నగర్ గ్రామానికి చెందిన పసుల ప్రశాంత్(25) వెంకటేశ్వర్లపల్లి కి వివాహానికి బైక్ పై వెళ్లి వస్తుండగా నల్లగుంట గ్రామ శివారులో మలుపు వద్ద బైక్ అదుపుతప్పి పడిపోగా అక్కడికక్కడే మృతి చెందాడు. గ్రామస్తులు 108 కి సమాచారం అందించి అంబులెన్స్ లో ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ములుగు ఏరియా హాస్పిటల్ కి తరలించారు. మృతుడికి తల్లి, ఇద్దరు తమ్ముళ్ళు ఉన్నారు. ఈ విషయమై కేసు నమోదు చేసినట్లు వెంకటాపూర్ ఎస్సై సతీష్ తెలిపారు.

## తెలంగాణ గవర్నర్ కలిసిన కేయూ విసి ఆచార్య ప్రతాప్‌రెడ్డి

*ఎడ్యుకేషన్ కేయూ, మే 15 ప్రభాతవార్త :*



కాకతీయ విశ్వవిద్యాలయ 23వ స్నాతకోత్సవ" నిర్వహణ నిమిత్తం కాకతీయ విశ్వవిద్యాలయ ఛాన్సలర్, తెలంగాణా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మను, అనుమతిని కోరుతూ హైదరాబాద్ రాజ్ భవన్ లో వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి కలిసినట్టు రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఒక ప్రకటనలో తెలిపారు, జూలై మొదటివారం లో స్నాతకోత్సవ నిర్వహణకు సూత్రప్రాయంగా అంగీకారించినట్టు తెలిపారు. పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల వైస్ ఛాన్సలర్ వెంట ఉన్నారు.

## ఫార్మసి కళాశాల ప్రిన్సిపాల్‌గా ఆచార్య కృష్ణవేణి

*ఎడ్యుకేషన్ కేయూ, మే 15 ప్రభాతవార్త :*



కాకతీయ విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల నూతన ప్రిన్సిపాల్ అండ్ హెడ్‌గా ఆచార్య జే. కృష్ణవేణిని రెండు సంవత్సరాల కాలానికి నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఉత్తర్వులు జారిచేశారు. ఆచార్య కృష్ణవేణి ప్రస్తుత ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్.ప్రసాద్ నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు. ఆచార్య కృష్ణ వేణి నేతృత్వం లో 4 గురు పరిశోధకులు తమ పీహెచ్‌డీ పట్టా సాదించారు. ఆచార్య కృష్ణవేణి జాతీయ సేవ పథకం ప్రోగ్రాం ఆఫీసర్‌గా, వసతి గృహ సంయుక్త సంచాలకులు గా, పాఠ్య ప్రణాళిక అధ్యక్షురాలుగా పని చేశారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య కృష్ణవేణిని అభినందించారు.

# 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలి

## -ఆల్ ట్రేడ్ యూనియన్‌లు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

నర్సంపేట, మే 15, ప్రభాతవార్త

20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని ఆల్ ట్రేడ్ యూనియన్‌లు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.కార్మిక చట్టాలను అమలు చేయాలని కార్మికులకు,గుదిబండగా మారిన నాలుగు కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని,కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక జయప్రదం చేయాలని కోరుతూ గురువారం నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డు కూడలీ నుండి జయలక్ష్మి సెంటర్ వరకు సిఐటియు,బిఆర్‌టియు,ఏఐటియుసి,ఏఐఎఫ్‌టియ ు న్యూ,ఏఎఫ్‌యుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ చేశారు.ఈ సందర్భంగా ఏఐఎఫ్‌టియు న్యూ రాష్ట్ర అధ్యక్షుడు మూడెం మల్లేశం, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, సిఐటియు



జిల్లా అధ్యక్షుడు బానోతు సాగర్, ఏఐటిసి జిల్లా నాయకులు గుంపల్లి మునీశ్వర్, ఏఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్‌లు మాట్లాడుతూ కార్పొరేట్లకు కార్మికులను కట్టు బానిసలుగా మార్చే 4లేబర్ కోడ్ల రద్దుకై కార్మిక వర్గం ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.దశాబ్ద కాలంగా పోరాడి సాధించుకున్న హక్కులను చట్టాలను కార్పొరేట్ సంస్థలకు పణంగా పెట్టి శ్రామిక వర్గ శ్రమశక్తిని కారు చౌకగా దోచుకోవడానికి మరిన్ని అదనపు లాభాలను పోగు చేసుకోవడానికి పని గంటల భారాన్ని పెంచడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమైందని దీనికి వ్యతిరేకంగా కార్మికులు ఇరువైన దేశవ్యాప్తంగా సంఘటితమై సమ్మె చేస్తున్నారని అన్నారు.సమ్మెలో పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మినారాయణ, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు హనుమకొండ శ్రీధర్, పట్టణ కార్యదర్శి రాజు, బిఆర్‌టియు జిల్లా నాయకులు పెరమాండ్ల రవి, నాయిని వేణుచంద్, బొల్లం ప్రసాద్, అన్నం రాజు, అనిల్, ఏఐఎఫ్టియు న్యూ నాయకులు అశోక్, రవి, పైడి, ఆనంద్, ఐఎఫ్‌టియు నాయకులు కుమార్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి పేరుతో విదేశీయుల కాళ్ళు కడగడం సిగ్గుచేటు

## -బిజెపి జిల్లా ప్రచార కార్యదర్శి బాల్నే జగన్

నర్సంపేట, మే 15, ప్రభాతవార్త

సంస్కృతి పేరుతో విదేశీయుల కాళ్ళు కడగడం సిగ్గుచేటు అని బిజెపి జిల్లా ప్రచార కార్యదర్శి బాల్నే జగన్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది తెలంగాణ మహిళల ఆత్మగౌరవానికి జరిగిన ఘోరమైన అవమానం సిగ్గుచేటన్నారు.తెలంగాణ మహిళలతో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రపంచ అందగత్తెల పోటీదారుల కాళ్ళు కడిగించిందన్నారు.కొండా సురేఖ,సీతక్క స్థానిక మంత్రులుగా ఉన్న ఓరుగల్లులో విదేశీ మహిళల కాళ్లు కడిగి తెలంగాణ పరువు కాంగ్రెస్ ప్రభుత్వం తీసిందన్నారు.ఆ తర్వాత టవల్స్‌తో వారి కాళ్ళు తుడిపించిన వైనం.రాణి రుద్రమదేవి,సమ్మక్క సారక్కలు,చాకలి ఐలమ్మ లాంటి వీరవనితలు పుట్టిన నేల మా ఓరుగల్లు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ మహిళలతో పాటు,దేశంలోని మహిళ లోకాన్ని ప్రపంచం ముందు అవమానపరిచిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిందన్నారు.తెలంగాణ ఆడపడుచులతో మిస్ వరల్డ్ పోటీదారుల కాళ్లు




కడిగించడం తువ్వాలతో తుడిపించడం అవమానకరమైన దుర్మార్గమైన అత్యంత హేయమైన చర్య,యావత్ తెలంగాణ మహిళా లోకానికి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే క్షమాపణలు చెప్పాలన్నారు. మహిళలను కోటీశ్వరులను చేస్తామని తమ కాళ్ళ మీద తాము నిలబడేలా మహిళల ఆత్మగౌరవాన్ని పెంచుతామని గొప్పగా చెప్పే ప్రభుత్వం విదేశీయుల కాళ్లు కడిగించడం ద్వారా ఈ సమాజానికి ఏం సంకేతాలు ఇచ్చారన్నారు.దీనిని యావత్తు సమాజం ఖండిస్తుందన్నారు.

# రైతులు నూతన వంగడాలతో వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు

దుగ్గొండి, మే 15, ప్రభాతవార్త

రైతులు నూతన వంగడాలతో వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగబడులు వస్తాయని ఏడిఎ దామోదర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గురువారం రైతు వేదికలో డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు విత్తనాలు విత్తే ముందు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలన్నారు. రైతులు విత్తనాలు నాటే ముందు విత్తన శుద్ధి చేసి విత్తితే మంచి దిగుబడులు వస్తాయన్నారు. రైతులు వ్యవసాయం సాగు చేసే ముందు వ్యవసాయ అధికారులు సూచనలు సలహాలు తీసుకోవాలన్నారు. డీలర్లు నాణ్యమైన విత్తనాలు అమ్మాలన్నారు. లూస్ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు విత్తనాలు విక్రయిస్తే తప్పకుండా బిల్లులు ఇవ్వాలన్నారు. ఎంఆర్‌పి ధరలకు విత్తనాలను విక్రయించాలన్నారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. డీలర్లు షాపుల ముందు ధరల పట్టిక పెట్టాలన్నారు. ప్రతి రైతుకు బిల్లులు తప్పకుండా ఇవ్వాలన్నారు. ఏవో మాధవి, ఎఇవో హనుమంతు, ఏఇవోలు హనుమంతు రాజేష్, వైజయంతి, విజయ్‌కుమార్, డీలర్లు జన్ను రవి, నర్సింహారెడ్డి, దేవేందర్, రాజు, వేణు, భాస్కర్, కూనూరి సతీష్, బీరం సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉండకూడదు

## -ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట, మే 15,ప్రభాతవార్త



ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉండకూడదని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అధికారులకు సూచించారు.గురువారం సివిల్ సప్లై అధికారులు,ఏకేపీ,కో ఆపరేటివ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే మిల్లర్లపై చర్యలు తప్పవన్నారు.సేకరించిన ధన్యాన్ని ఆలస్యం లేకుండా మిల్లులకు పంపించాలన్నారు.జిల్లాల్లో మిగతా ప్రాంతాల్లో ధాన్యం సేకరణ దాదాపు పూర్తయినందున నర్సంపేట పై నియోజకవర్గం పై అధికారులు పూర్తిగా శ్రద్ధ వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో డీసీఎస్‌ఓ కిష్టయ్య, డీఎం సివిల్ సప్లై సంధ్యారాణి, డీఆర్డీఓ కౌసల్య, డీసీఓ నీరజ, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

# రెడ్డి మహిళ పరపతి సంఘం భవన నిర్మాణానికి భూమి పూజా చేసిన ఎమ్మెల్యే

నర్సంపేట, మే 15, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలోని రెడ్డి మహిళా పరపతి సంఘం భవన నిర్మాణం కొరకు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి గురువారం భూమి పూజా చేశారు.పరపతి సంఘం లావాదేవీల సమావేశంలో వారు మాట్లాడుతూ కుటుంబాలు ఆర్థిక పరిపుష్టిత పొందాలంటే మహిళలు చైతన్యవంతులు అవడంతో పాటు పరిశ్రమలను స్థాపించి ఆర్థికంగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వ నమోదు కార్డుల పంపిణి

నర్సంపేట, మే 15, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు ఐదు లక్షల ప్రమాదబీమా కల్పించినందున సభ్యత్వ నమోదు చేసుకున్నవారికి మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామంలో నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి అడప నర్సింగరావు కార్డుల పంపిణి చేశారు. ఈ సందర్భంగా నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివ్వాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్న నందమూరి తారకరామారావు తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ నలు దిశల గర్వంగా తలెత్తుకునే విధంగా నిలబడిన మహనీయుడు పటేల్ పట్వారి వ్యవస్థాను రద్దు చేసి ప్రజల వద్దకు పాలన అనే నినాంతో మండలాలు ఏర్పాటు చేశారు. పేదలకు రెండు రూపాయల కిలో బియ్యం చేనేత వస్త్రాలను ధరించాలని చీర, దోతి, వృద్ధులకు పింఛన్లు ఉండటానికి ఇల్లు స్త్రీలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించన మహాపురుషుడన్నారు. నర్సంపేట మండల పార్టీ అధ్యక్షులు కొక్కు జంపయ్య, చెన్నారావుపేట మండల అధ్యక్షులు అల్లాడివ ఎంకటనారాయణ, భాస్కర్, జ్వర్నెస్, సుందర్‌రాజ్, బాలస్వామి, రాకేష్, ప్రదీఫ్, శౌరిరాజ్, లర్ధుమారయ్య, ప్రకాష్, వలిరియన్, దాసయ్య, సునీల్, బోటర్, తోమాస్, జోజి, కిరణ్, సలోమాన్, రవి, సమ్మయ్య, కృష్ణ, జయప్రకాష్, శౌరిరాజు, సుందర్, బాలయ్య, తన్మయ్, విస్మయ్, ఎండి రఫి తదితరులు పాల్గొన్నారు.

# వదూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నల్లబెల్లి, మే 15, ప్రభాతవార్త



మండలంలోని లెంకాలపల్లి గ్రామానికి చెందిన కీసరి శ్రీలత పెద్ద రవి దంపతుల కుమారుడు గంగరాజు- అంజలిల రిసెప్షన్ వేడుకకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

*భూపాలపల్లి, మే 15, ప్రభాతవార్త*



ఈనెల 20వ తేదీన తలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక సంఘాల నాయకులు కోరారు. గురువారం ఉదయం కేటీకే ఓసిపి త్రీ ప్రాజెక్ట్ నందు కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గేటు మీటింగ్ నిర్వహించారు. ఈ గేట్ మీటింగ్లో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు, ఏఐటిసి బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్ , ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి, కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి పసునూటి రాజేందర్ , కేంద్ర కమిటీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ రత్నం సమ్మిరెడ్డి, టీబీజీకేఎస్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బడితల సమ్మయ్య, సిఐటియు బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను 4 కోడ్లుగా కుదించి దేశంలోని 50 కోట్ల మంది సంఘటిత అసంఘటిత కార్మికులకు తీరని ద్రోహం తలపెట్టడం జరిగింది. పరిశ్రమల యాజమాన్యాలు కార్మికులకు ఇదివరకు ఉన్న విధంగా వేతన ఒప్పందాలు, పెన్షన్, అల వెన్సులు, ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లు, హెచ్ఆర్ఏ, వైద్య సౌకర్యం, మరియు పరిశ్రమలలో రక్షణకు సంబంధించిన పరికరములు, త్రాగునీరు, క్యాంటీన్ సౌకర్యము, విధి నిర్వహణలో కార్మికులు ప్రమాదానికి గురి అయినట్లయితే యాజమాన్యాలకు ఎలాంటి సంబంధాలు లేకుండా ఉండే విధంగా పరిశ్రమల యాజమాన్యాలకు అనుకూలంగా చట్టాలను సవరించడం జరిగిందనీ అన్నారు. ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ నిబంధనలను తుంగలో తొక్కి ఎనిమిది గంటల పని విధానానికి బదులుగా 12 గంటల పని విధానాన్ని నాలుగు కోడ్ ద్వారా పొందుపరచడం జరిగింది. యాజమాన్యాలు తమ ఇష్టం వచ్చినప్పుడు గనులు పరిశ్రమలు మూసివేయ దానికి మరియు కార్మికులను విధుల నుండి తొలగించడానికి పూర్తి అధికారాలు అవకాశాలు కల్పించడం జరిగిందనీ అన్నారు. ఇప్పటికే బిజెపి పాలిత రాష్ట్రాలలో ఇలాంటి కార్మిక వ్యతిరేక ఆర్డినెన్స్లు బలవంతంగా జారీ చేయడం మరియు అమలు చేయించడం జరిగిందని ఆరోపించారు. వీటికి నిరసనగానే పాత చట్టాలను కొనసాగించాలని, నాలుగు కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 14 కార్మిక సంఘాల ఐక్యవేదిక తరపున ఈ నెల 20వ తేదీన దేశవ్యాప్త సమ్మెను సింగరేణి కార్మికులందరూ విజయవంతం చేయాలని కోరారు.

జయశంకర్ వార్త



## పుష్కరాలకు వచ్చే భక్తులకు ఉచిత అన్నదానం

*భూపాలపల్లి, మే 15, ప్రభాతవార్త*



కమలాపూర్ క్రాస్ రోడ్డులో కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలకు వెళ్లే భక్తులకు అన్నదాన కార్యక్రమము ను గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. సోలీస్ ఐకేర్ హాస్పిటల్ హైదరాబాద్ మరియు దాతల సహకారంతో ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. గురువారం నుండి 26వ తేదీ వరకు ఉచిత అన్నదానం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతిరోజూ రెండు వేల మందికి సరిపడా భోజన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే సత్యనారాయణ రావు ప్రకటించారు. కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలకు వచ్చిపోయే భక్తులు కమలాపూర్ క్రాస్ రోడ్డు దగ్గర ఆగి భోజనం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రతీరోజూ రెండు, మూడు రకాల కర్రీస్, ఒక వడతో పాటు మజ్జిగతో కూడిన భోజనాన్ని అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాతలను అభినందించారు. అనంతరం అక్కడున్న ఎమ్మెల్యే తో పాటు అధికారులు, భక్తులు మధ్యాహ్న భోజనం చేయడం జరిగింది.

## ఒకరోజు సమ్మెతో సాధించేది ఏమీ లేదు

*భూపాలపల్లి, మే 15, ప్రభాతవార్త*



సింగరేణి పరిశ్రమలో ఒకరో సమ్మె చేయడం వల్ల కార్మికులకు కార్మిక సంఘం నాయకులు సాధించి పెట్టేది ఏమీ లేదని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి అన్నారు. యూనియన్ నాయకులు ఈనెల 20న జరిపే సమ్మెను దృష్టిలో ఉంచుకొని గురువారం సాయంత్రం స్థానిక జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు అన్ని డిపార్ట్మెంట్ల అధికారులతో ఆయా గనుల ఏజెంట్లు మేనేజర్లు మరియు సంక్షేమ అధికారులతో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఏరియా అధికార ప్రతినిధి కే మారుతి తెలిపారు. మీటింగ్ కి ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి పాల్గొని అధికారులతో కార్మికులు సమ్మె చేయకుండా చూడాలని మరియు సమ్మె చేస్తే తను ఆర్థికంగా నష్టపోతాడని కార్మికులకు వివరంగా చెప్పాలని, అలాగే సంస్థ కూడా నష్టాల్లోకి వెళుతుందని కార్మికులకు వివరించి చెప్పాలని అన్నారు. అలాగే కార్మికులు సమ్మెలోకి వెళితే మన ప్రొడక్షన్ ఎలా తీయాలి, తీసిన ప్రొడక్షన్ ఎలా డిస్పాచ్ చేయాలి ముందు చూపుతో అందరు అధికారులు ప్రొడక్షన్ కి ఆటంకం కలవకుండా తీసిన ప్రొడక్షన్ ని ఎక్కువ మొత్తంలో డిస్పే అయ్యే విధంగా చూడాలని ఈ సందర్భంగా వారికి తెలియజేశారు. ఈ సమావేశంలో ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర , ఏరియా ఇంజనీర్ ఎం ఎర్రన్న , ఏటీఎం ఐడి జ్యోతి, ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటరామిరెడ్డి, వన్ గ్రూప్ ఏజెంట్ వెంకటరమణ, సేఫ్టీ ఆఫీసర్ జివిఎల్ ప్రసాద్, ఏసీఎంవో డాక్టర్ పద్మజ, వివిధ విభాగాలకు చెందిన అధికారులు, ఆయా గనుల మేనేజర్లు, ప్రాజెక్టు ఆఫీసర్లు, సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని ఒకరు మృతి

*భూపాలపల్లి, మే 15, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలోని కృష్ణ కాలనీ క్వార్టర్స్ లో ఆర్థిక ఇబ్బందులతో వడ్డే అనిల్ అనే వ్యక్తి గురువారం మనస్థాపకు గురై ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ కథనం ప్రకారం పట్టణంలోని కృష్ణ కాలనీ టి2 క్వార్టర్స్ లో నివాసం ఉంటున్న సింగరేణి కార్మికులు కుమారుడు వడ్డే అనిల్ ఆర్థిక ఇబ్బందులతో ఉరివేసుకొని చనిపోయినట్లు మృతిని తండ్రి స్వామి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రూ 52 వేల విలువ సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

*చిట్యాల, మే 15 ప్రభాతవార్త:*



మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన తిప్పని లక్ష్మి ్మ, తీర్థాల సుస్మిత లకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్ అందజేశారు. గ్రామానికి చెందిన తిప్పని లక్ష్మి ్మ, తీర్థాల సుస్మితలు అనారోగ్యం బారిన పడి ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక చొరవతో ఇద్దరు మహిళలకు రూ 52 వేల విలువమంజూరయ్యాయి నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, స్థానిక నాయకులతో కలిసి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఏరుకొండ గణపతి, గ్రామ శాఖ అధ్యక్షుడు నీలం కుమారస్వామి, తాటి కంటి మల్లయ్య, చెవుల రమేష్, సంపెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాశింపల్లి టూ వేములవాడ, కొండగట్టు

### పాదయాత్రగా బయలు చేరిన ముగ్గురు స్వాములు

*భూపాలపల్లి రూరల్, మే 15, ప్రభాతవార్త:*



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిదిలోని కాసింపల్లి గ్రామానికి చెందిన చల్లూరి మహేష్, బౌతు రాకేష్, రాయం చందు పాదయాత్రగా వేములవాడ, కొండగట్టుకు గురువారం తరలివెళ్లారు. అర్థమండల హనుమాన్ దీక్ష వేసుకున్న యువకులు విరమణలో భాగంగా పాదయాత్రగా వేములవాడ రాజేశ్వరస్వామి, అలాగే, కొండగట్టు అంజన్న స్వామిని దర్శించుకునేందుకు పాదయాత్రగా వెళ్లారు. ఈ నెల 23న జయంతి ఉండనున్న ప్రవత్వంతో ముందుస్తుగానే స్వాములు జయంతి నాటికి కొండగట్టుకు చేరుకునేలా ప్రణాళికలు రూపొందించుకున్నారు. మందలువేరారు. కాగా ముందుగా గ్రామంలోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఇరుముడులు కట్టుకున్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు క్షేమంగా వెళ్లిరావాలంటూ ఆశీర్వచనాలు ఇచ్చి సాగనంపారు.

## జిల్లా సహాయ కార్యదర్శిగా వెంకన్న నియామకం

*భూపాలపల్లి, మే 15, ప్రభాతవార్త*



టియూడబ్ల్యూజే (బీ143) నుండి తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (ఎస్.యూ.జే.ఐ)లోకి చేరికల పరంపర కొనసాగుతుంది. తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్(ఎస్.యూ.జే.ఐ) జయశంకర్ భూపాలపల్లి జిల్లా సహాయ కార్యదర్శిగా క్యాతం వెంకటేశ్వర్లు నియమించినట్లు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పావుశెట్టి శ్రీనివాస్ ప్రకటించారు. ఈ మేరకు కాకతీయ ప్రెస్ క్లబ్ లో జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్ సమక్షంలో వారికి సభ్యత్వంను, నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతంగా నియమితులైన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు నారగౌని పురుషోత్తం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ ఆదేశాల మేరకు జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బండారి రాజు, సంయుక్త కార్యదర్శి కడపాక రవి, ఆర్గనైజ్ సెక్రెటరీ బొల్లపల్లి జగన్, మీడియా ఇంచార్జి కార్యాకరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్టియుసి ఆద్వర్యంలో ఘన సన్మానం

*భూపాలపల్లి, మే 15, ప్రభాతవార్త*

భూపాలపల్లి సింగరేణి ఏరియా హాస్పిటల్లో గురువారం ఐ ఎన్ టి యు సి పిట్ సెక్రటరీ మహబూబీ ఆధ్వర్యంలో సింగరేణి కార్మికులకు సేవలు అందిస్తున్న ఆర్థో డాక్టర్ తిలక్ జన్మదిన్న సందర్భంగా భూపాలపల్లి ఏరియా ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బేతెల్లి మధుకర్ రెడ్డి, సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు మద్దినేని శేషారత్నం, ఐ ఎన్ టి యు సి జనరల్ సెక్రటరీ పశునుటి రాజేందర్ , డిప్యూటీ జనరల్ సెక్రటరీ రత్నం సమ్మిరెడ్డి ఘనంగా సన్మానించడం జరిగింది. బ్రాంచ్ కార్యదర్శులు రమేష్ , రవికిరణ్ , నాయకులు బండ బాపు , భేరి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గోవుల అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

**రూరల్ సిఐ సర్వయ్య**

*మహబూబాబాద్ బ్యూరో, ప్రభాత వార్త:*



అక్రమ గోవుల రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని మహబూబాబాద్ రూరల్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ సర్వయ్య అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా అక్రమ గోవుల రవాణా నిర్మూలన కోసం మహబూబాబాద్ మండలంలోని కంబలపల్లి గ్రామంలో గురువారం చెక్పోస్ట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గోవులను సంరక్షి ంచాలని వాటిని అక్రమంగా తరలించాలని చూస్తే ఎంతటి వారినైనా ఉపేక్షి ంచేది లేదన్నారు. సి ఐ వెంట రూరల్ ఎస్సై దీపిక, ప్రొబేషనరీ ఎస్ఐ పి. నరేష్, హెడ్ కానిస్టేబుల్ వీరన్న, కానిస్టేబుళ్లు విజయ్, బాలరాజు, సోమల్లు, సురేష్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*ఖానాపురం, మే 15, ప్రభాతవార్త*



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం భూపతిపేట గ్రామానికి చెందిన జక్కుల రవి(35) నర్సంపేట నుండి ఖానాపురం వస్తున్న క్రమంలో పెద్దమ్మగడ్డ సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి క్రిందపడగా స్థానికులు గమణించి 108 వాహనానికి సమాచారం అందించారు. వ్యక్తిని హుటాహుటిన నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే క్రమంలో మార్గమధ్యలోనే మృతిచెందినట్లు డాక్టర్లు తెలిపారు. మృతునికి భార్య పద్మ, ఒక కుమారుడు ఉన్నారు. భార్య పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రఘుపతి తెలిపారు.

## బీజేపీ మండల ప్రధానకార్యదర్శిగా నరేష్

*చిట్యాల రూరల్, మే 15, ప్రభాతవార్త*

మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన గరిషె నరేష్ బీజేపీ మండల ప్రధానకార్యదర్శిగా నియమితులు య్యారు. ఆపార్టీ మండల అధ్యక్షుడు పీకే వెంకన్న బుధవారం కార్యవర్గం జాబితాను ప్రకటించారు. జాతీయవాద ఉద్యమాలకు ఆకర్షితుడైన ఆయన చిన్ననాటి నుండి ఆర్ఎస్ఎస్, విద్యార్థి దశలో ఏబీవీపీలో కళాశాల అధ్యక్షుడిగా, చౌటుప్పల్ పట్టణ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, సహాయ కార్యదర్శిగా, బీజేవైఎం చిట్యాల మండల అధ్యక్షుడిగా పనిచేశారు. ప్రస్తుతం బీజేవైఎం నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ గా పనిచేస్తున్నారు. నరేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన పదవీ బాధ్యతలను శక్తివంచన లేకుండా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనకు అప్పగిం చిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ మైళ్ల నరసింహ, మండల అధ్యక్షుడు పీకే వెంకన్నకు కృతజ్ఞతలు తెలిపారు.

## పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్

*చిట్యాల రూరల్, మే 15, ప్రభాతవార్త :*

కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం పొందలేని పేదలకు సీఎంఆర్ఎఫ్ పథకం కొండంత అండగా నిలుస్తోందని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. గురు వారం చిట్యాల మండలం ఉరు మడ్ల గ్రామంలోని తన స్వగృ హంలో ఆగ్రా మానికి చెందిన జనపాల రామనర్సయ్యకు సీఎంఆర్ఎఫ్ నుండి మంజూరైన రూ.28,500 వేల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, జనపాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## భానుడి ప్రతాపంతో ప్రజలు విలవిల

**-రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు**

**-నిర్మానుష్యంగా మారిన రోడ్లు**

**-బయటకు రావడానికి జంకుతున్న ప్రజలు**

**-జాగ్రత్తలు పాటించాలి**

**-జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆర్.ఎం జగదీశ్వర్**

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*



రాష్ట్రంలో రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో భానుడి ప్రతాపంతో ప్రజలు విలవిలలాడుతున్నారు. జిల్లాలో గత వారం రోజుల నుండి ఎండ తీవ్రత విపరీతంగా పెరుగడంతో ప్రజలు అల్లాడుతున్నారు. ఉదయం 7గంటల నుండే భానుడు ఉగ్రరూపం దాల్చడంతో ప్రజలు బయటకు రావడానికి జంకుతున్నారు. ఎండ తీవ్రత పెరుగడంతో పగటి ఉష్ణోగ్రతలు 40డిగ్రీలు దాటిపోతున్నాయి. ఉష్ణోగ్రతలు పెరిగే కొద్ది ఇంట్లో ఉన్నా వడదెబ్బ ముప్పు తప్పదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఈ వేసవి తరుణంలో ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని సీనియర్ వైద్యులు డాక్టర్ జగదీశ్వర్ సూచించారు.

**-వడదెబ్బ లక్షణాలు:**

వడదెబ్బ వచ్చిన వారికి తలనొప్పి రావడంతో పాటు జ్వరం, విరేచనాలు, వాంతులు అవుతాయి. నోరు ఎండుకపోవడంతో పాటు మూత్ర విసర్జన రాకుండా ఉండడం లాంటివి జరుగుతాయి.

**-జాగ్రత్తలు:**

**ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆర్.ఎం డాక్టర్ జగదీశ్వర్:**



-ఉదయం 10గంటల లోపే పనులను ముగించుకోవాలి, సాయంత్రం తిరిగి 5 తర్వాతనే బయటకు వెళ్లాలి.

-అత్యవసరంగా వెళ్లాల్సి వస్తే తమ వెంట ఎండ తగులకుండా గొడుగు, టోపీ, రుమాలు తీసుకెళ్లాలని, తెల్లని నూలు వస్త్రాలు ధరించాలని, మంచినీటిని వెంట తీసుకెళ్లాలన్నారు.

-రోజుకు 5నుండి6లీటర్ల నీటిని తీసుకోవాలన్నారు.

-నీటితో పాటు ఉప్పు కలిపిన నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరినీళ్ల తీసుకోవడం ద్వారా ఎలక్ట్రోలైట్స్ పుష్కలంగా శరీరానికి అందించవచ్చని అవి వడదెబ్బ బారిన పడకుండా కాపాడుతాయన్నారు.

-ఎప్పుడు వండిన ఆహారాన్ని అప్పుడే తీసుకోవాలన్నారు.

-వేసవిలో మద్యం తీసుకోవడం శరీరానికి తీవ్ర ముప్పు అని అది డీహైడ్రేషన్‌కు దారి తీస్తుందని మద్యానికి దూరంగా ఉండాలన్నారు.

-వేడిచేసి చల్లార్చిన లీటరు నీటిలో ఓఆర్ఎస్ కలుపుకొని తాగడంతో డీహైడ్రేషన్ బారిన పడకుండా చూసుకోవచ్చన్నారు.

-షుగర్, బిపి ఉన్న రోగులు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. వైద్యులను సంప్రదించి బిపి మందుల డోసులను సరిచేసుకోవాలన్నారు.

-ముఖ్యంగా 10సంవత్సరాల లోపు పిల్లలు, 60సంవత్సరాలు దాటిన వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, సాధ్యమైనంత వరకు వారు ఇంట్లోనే ఉండేలా చూసుకోవాలన్నారు. వీరికి ఎండ తగలడం వలన చెమట రూపంలో నీరు బయటకు వెళ్తుందని తద్వారా వారు వెంటనే నిరసపడుతారని, అదేవిధంగా వారికి రక్తశాతం తగ్గడంతో మూత్రపిండాలకు హానికలిగి మెదడు పనిచేయకుండా అవుతుందని తద్వారా అపస్మారక స్థితిలోకి వెళ్లి మరణించే ప్రమాదం కూడా ఉందని వారి పట్ల తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు.

-వడదెబ్బ తగిలిన వారిని ముందుగా నీడ ప్రదేశానికి తరలించి తడిగుడ్డతో తుడవాలి. వారికి ఓఆర్ఎస్ పౌడర్ కలిపిన నీటిని త్రాగించాలన్నారు. ప్రథమ చికిత్స చేసిన అనంతరం వారిని దగ్గర్లోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించాలన్నారు. ప్రతి ఒక్కరు వైద్యులు సూచించే జాగ్రత్తలను పాటించి ఎండవేడి నుండి తమను తాము కాపాడుకోవాలని జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆర్.ఎం డాక్టర్ జగదీశ్వర్ సూచిస్తున్నారు.




## అత్యుత్తమ జూనియర్ కళాశాలలో ప్రవేశాలకై ధరకాస్తుల ఆహ్వానం

*మహబూబాబాద్ టౌన్,మే15,ప్రభాతవార్త:*

అత్యుత్తమ జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలకై 2025-26 సంవత్సరానికి గాను ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యుల్ కులాల అభివృద్ధి అధికారి ఎం.నర్సింహస్వామి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవడానికి 7.0/400జిపిఎ ఆపై గ్రేడు పొందిన విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. ప్రభుత్వ షెడ్యుల్ కులాల, వసతిగృహాల/ఆశ్రమ పాఠశాలలు/కస్తూర్బా పాఠశాలలు, ప్రభుత్వ, మున్సిపల్, జిల్లాపరిషత్, ఎయిడెడ్ పాఠశాలలో చదివిన విద్యార్థులు, ప్రభుత్వ సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్స్, జవహర్ నవోదయ విద్యాలయాల విద్యార్థులు, బెస్ట్ అవైలబుల్ స్కీం కింద చదివిన విద్యార్థులు మాత్రమే ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ధరఖాస్తు చేసుకునే విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1,50,000/-, పట్టణ ప్రాంతానికి చెందిన వారికి రూ.2,00,000/- వరకు మించరాదన్నారు. ఈ నెల 17 నుండి 31తేదీ వరకు ఈపాస్ వెబ్‌సైట్ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలన్నారు.

## కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

**-ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్**

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*




కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. గూడూరు మండలం రాములుతండాలో ఇటీవల విద్యుత్‌షాక్‌తో మరణించిన సునావత్ వినోద కుటుంబ సభ్యులకు గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కును అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ప్రతి కుటుంబానికి రెండు సంక్షేమ పథకాలు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. 2017నుండి కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పదవులు దక్కుతాయన్నారు. పార్టీ సంస్థాగత పటిష్టతకు కృషిచేసేందుకు కార్యకర్తల నుండి ధరఖాస్తులు స్వీకరించే కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ అధికారులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు ఏఐకేఎంఎస్ సంపూర్ణ మద్దతు

*మహబూబాబాద్ అగ్రికల్చర్,మే15,ప్రభాతవార్త:*




కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 20న చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు అఖిల భారత రైతుకూలీ సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జుదేవేందర్ తెలిపారు. గురువారం స్థానిక బట్టు అంజయ్య భవన్‌లో బందారు ఐలయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మిక, కర్షకుల హక్కులను హరించే విధానాలను వ్యతిరేకిస్తూ కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న మూడు విధానాలను నిరసిస్తూ కార్మిక సంఘాల చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో రైతు సోదరులు అధికసంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ నెల 16నుండి 19వరకు అన్ని గ్రామాల్లో సంఘం ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించి దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు మైనం యాకయ్య, సక్రు, యాదగిరి, యుగంధర్, లింగన్న, తాజ్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షం...., అపార నష్టం

*దంతాలపల్లి మే 15 ప్రభాతవార్త*

మండలంలో గురువారం అకాల వర్షం రైతులను నిలువునా ముంచింది. భారీగా గాలితో కూడిన వర్షం కారణంగా కల్లాల్లో ఉన్న ధాన్యం మొత్తం నీటిపాలుకాగా అపార నష్టం వాటిల్లింది. ఓ వైపు మండలంలో కొనుగోలు కేంద్రాలు యు ద్ధ ప్రాతిపదికన ప్రారంభించి, రైతుల నుంచి ధాన్యం సేకరిస్తున్నా, వరుణుడి భారి నుంచి రైతు తప్పించుకో లేకపోయాడు. మండలంలో దాదాపుగా వరి కోతలు పూర్తి కావచ్చినప్పటికీ కల్లాల్లో ఆరబోసిన ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయింది.

## గుండెపోటుతో న్యాయవాది పొన్నం వేణుమాదవ్ మృతి

*భువనగిరి రూరల్ మే 15 ప్రభాతవార్త*

:న్యాయవాది పొన్నం వేణుమాధవ్ గుండెపోటుతో మరణించడంతో ఆయన మృతిపట్ల యాదాద్రి భువనగిరి జిల్లా బార్ అసోసియేషన్ తరపున గురువారం జిల్లా కోర్టు పరిధిలోని బార్ అసోసియేషన్ హాల్లో వేణుమాధవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కోర్టులో మోనం పాటించి సంతాపం ప్రకటించారు. ఈసందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా న్యాయవాది వృత్తిలో ఉంటు అనేకమంది పేదలకు, వివిధ వర్గాల ప్రజలకు చట్టపరంగా న్యాయం కోసం పెద్ద ఎత్తున కృషి చేశాడని అన్నారు. జిల్లా కోర్టు ఆవరణలో అకస్మాత్తుగా కుప్పకూలి గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరం అని అన్నారు. ప్రభుత్వం న్యాయవాది మృతికి స్పందించి ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాధవి లత, సివిల్ కోర్టు న్యాయమూర్తి ఉషారాణి, బారసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొల్లెపల్లి కుమార్, సీనియర్ న్యాయవాదులు గోద వెంకటేశ్వర్లు, పాశం శ్రీదర్, బబ్బురి హరినాద్, ఎం.చంద్రశేఖర్ రెడ్డి, ఎస్. జంగారెడ్డి ,చేగూరి ఐలయ్య , సిహెచ్. సిద్ధిరాములు ,శారధ , నాగేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త మే 15*

నాగార్జునసాగర్ కొత్త వంచన వద్ద గుర్తుతెలియని మృతదేహం లభించినట్టు సాగర ఎస్సై సంపత్ తెలిపారు ఎస్సై నాగార్జునసాగర్ కొత్త బ్రిడ్జి సమీపంలోని ఎడమవైపున సుమారు 40 సంవత్సరాల వయసు గలిగిన యువకుని మృతదేహం గుర్తించినట్లు స్థానికులు జరిపిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు మృతదేహం కనీసం మూడు రోజుల క్రితం నీటిలో పడినట్టుగా దాని కారణంగా గుర్తుపట్టలేని విధంగా తయారైందని ఎవరైనా గుర్తించిన వారు సాగర్ పోలీస్ స్టేషన్ ని సంప్రదించాలని ఆయన కోరారు

## ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్య

*గట్టుప్పల్,15మే,ప్రభాతవార్త:*

ఇటీవల మృతి చెందిన గట్టుప్పల్ మండలం, వెల్మకన్నె గ్రామానికి చెందిన వల్లపు మల్లేష్ (37) హత్యా ఉదంతాన్ని పోలీసులు ఛేదించారు. వివరాల్లోకెళ్తే... వెల్మకన్నె గ్రామానికి చెందిన వల్లపు మల్లేష్ అనే వ్యక్తిని అతని భార్య ప్రియుడితో కలిసి అక్రమ సంబంధానికి అడ్డువస్తున్నాడనే నెపంతో హత్య చేశారు. దీనికి సంబందించిన వివరాలను డిఎస్పీ శివరాంరెడ్డి పోలీస్ స్టేషన్‌లో గరువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వెల్లడించారు. వల్లపు మల్లేష్ ఈ నెల 11వ తేదీన మృతి చెందగా, మృతుని తల్లి వెంకటమ్మ ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈక్రమంలో పోలీసులు మృతుని భార్య వల్లపు హేమలతను విచారిం చగా, అసలు విషయం వెలుగులోకి వచ్చింది. గట్టుప్పల్ మండలం, వెల్మకన్నె గ్రామానికి చెందిన వల్లపు హేమలత(33)ఆదే గ్రామానికి చెందిన రేవల్లి నవీన్(30) అనే వ్యక్తితో కొంతకాలంగా అక్రమ సంబంధం పెట్టకోవడంతో హేమలత భర్త మల్లేష్ ప్రశ్నించడంతో అతడిని అడ్డు తొలగించు కోవాలనే ఉద్దేశంతో, నవీన్ ఈ నెల 10వ తేదీన మృతిడి ఇంట్లో టైల్స్ పని చేయడానికి వచ్చి, ఇరువురు మద్యం సేవించారు. మల్లేష్‌కు స్పృహలేని స్థితిలో అదేరోజు రాత్రి మంచంపై నిద్రిస్తున్న మల్లేష్‌ను మృతుడి భార్య హేమలతతో కలిసి నవీన్ టవల్‌తో శ్వాస ఆడకుండా చేసి హత్య చేశారు. హత్య చేయడానికి ఉపయోగించిన ఆధారాలను లేకుండా చేయాలని చూశారు. కాగా మృతుడి తల్లి వెంకటమ్మ తన కుమారుడి మృతి అనుమానాస్పదంగా ఉన్నదని పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతుడి భార్య హేమలతను విచారించగా, అక్రమసంబంధ హత్యా ఉధంతం వెలుగు చూసింది. దీంతో హేమలతతోపాటు ప్రధాన నిందితుడు రేవల్లి నవీన్‌ను అదుపులోకి తీసుకొని, రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్పీ తెలిపారు. ఈ కేసును వేగంగా దర్యాప్తు చేపట్టి ఛేదించిన చండూరు సిఐ ఆదిరెడ్డి, గట్టుప్పల్ ఎస్ఐ వెంకట్‌రెడ్డి, ఏఎస్ఐ ఆర్.అంజయ్య, సిబ్బం ది వి.రమేష్, ,సుదర్శన్‌లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## రైతు వేదికలో సామాగ్రి చోరీ

*నేరేడుచర్ల మే 15 ప్రభాతవార్త*



జానల్ దిన్నె రైతు వేధికలో గుర్తు తెలియని దొంగలు సామాగ్రిని దోచుకెళ్లినట్లు మండల వ్యవసాయాధికారి జావిద్ గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. గత రెండు రోజుల క్రితం రైతు వేదికను సందర్శించినప్పుడు దానిలో పెద్ద టేబుల్, అల్మార్ ఉందని తెలిపారు. గురువారం ఉదయం కొందరు రైతులు ఇచ్చిన సమాచారం వేరకు వెళ్లి పరిశీలించగా తలుపులు ధ్వంసం చేసి సామాగ్రి ఎత్తుకెళ్లినట్లు వ్యవసాయ అధికారితెలిపారు. గతంలో కూడా రైతు వేధిక తులుపులు పగులగొట్టి దానిలోని ఫ్యాన్లు, మోటర్, ట్యూబ్ లైట్స్, చైర్స్. కరెంటు మీటర్ వైర్, ఫైల్స్ గుర్తు తెలియన వ్యక్తులు దొంగలించకపోయారని, స్విచ్ బోర్డులు కూడా ద్వంసం చేశారని తెలిపారు. గతంలో అనేక సార్లు మరమ్మతులు చేయించినప్పటికి ఫలితం లేదని, ఈ మేరకు ఉన్నతాధికారులకు సమాచారం అందించామని వారి సూచనల మేరకు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## విద్యుత్‌మోటార్ల వైరు చోరీ

*హుజూర్‌నగర్ రూరల్,మే15,ప్రభాతవార్త:*



హుజూర్‌నగర్ మండలంలోని వేపలసింగారం గ్రామంలోని వ్యవసాయ పొలాలకు సంబంధించిన విద్యుత్‌మోటార్ల వైరును గుర్తు తెలియని దుండగులు అపహరించుకుపోయారు. వేసవికాలం కావటంతో పొలాల వద్ద ఎవరూ లేకపోవడాన్ని గమనించిన దొంగలు చోరీ చేసినట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం పొలాల వద్దకు వెళ్ళిన రైతులు చోరీ జరిగినట్లు గుర్తించారు. పెద్దకాలవ ప్రక్కన్న ఉన్న మర్రిచెట్టు దగ్గరలోని సుమారు 100 బోరు మోటర్ల కు ఉన్న స్టార్టర్ బాక్స్ దగ్గర నుంచి మోటార్ వరకు ఉన్న 20 మీటర్ల కేబుల్ వైరు చోరీ చోరీ చేసినట్లు బాధితులు తెలిపారు. ఒక్కో రైతు కు 2000 నుంచి 3000 రూపాయల వరకు అన్నదాతకు నష్టం వాటిల్లినట్లు ,కొందరి స్టార్టర్ బాక్స్ లు ద్వంసం చేసినట్లు రైతులు వాపోయారు .గతంలో కూడా ఇలాంటి చోరీ ఘటనలు జరిగాయని, పోలీసులు స్పందించి దొంగలను పట్టుకోవాలని రైతులు కోరుతున్నారు.

## చెరువులో దూకి ఎయిమ్స్ విద్యార్థి ఆత్మహత్య

*బీబీనగర్, మే 15 ప్రభాతవార్త:*



బీబీనగర్ మండల కేంద్రంలోని ఎయిమ్స్ మెడికల్ కళాశాల ఎంబిబిఎస్ నాలుగో సంవత్సరం విద్యార్థి బుధవారం రాత్రి చెరువులో దూకి ఆత్మహ త్యకు పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. సీఐ ఎం. ప్రభాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కేరళ రాష్ట్రం త్రిసూర్ కు చెందిన అభిజిత్ (25) బీబీనగర్ ఎయిమ్స్ లో ఎంబిబిఎస్ నాలుగవ సంవత్సరం చదువుకుంటూ బుధవారం రాత్రి 7 గంటల ప్రాంతంలో తన వాహనంపై వెళ్లి వాహనాన్ని అక్కడే పార్క్ చేసి చెరువులో దూకి ఆత్మహత్య పాల్పడినట్లు తెలిపారు. గురువారం తెల్లవారుజామున స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా మృతదేహాన్ని బయటకు తీసి భువనగిరి జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి పి.పి జాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ ప్రభాకర్ రెడ్డి తెలిపారు

# తొర్రూరు వార్త

## ఛోరికి గురైన ట్రాన్స్‌ఫార్మర్‌లోని

### కాఫర్‌వైరు,కరంట్ అయిల్ ః విద్యుత్ ఏఈ సిందు

*నెల్లికుదురు, మే 15, ప్రభాతవార్త*



మండలంలోని రావిరాల గ్రామ శివారులో వ్యవసాయ భూమిలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు సంబందించిన కాఫర్ వైరుతోపాటు విద్యుత్ అయిల్ ఛోరికి గురికావడంతో రూ.3లక్షల విలువైన నష్టం వాటిల్లినట్లు స్దానిక నెల్లికుదురు విద్యుత్ సబ్‌స్టేషన్ ఏఈ ఎన్ సిందు తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ....మండలంలోని రావిరాల గ్రామ శివారులో ఎస్ఎస్ నెం 15లో 63కెవి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మరమత్తుల నిమిత్తం గద్దె పైనుండి కిందికి దించిన నేపద్యంలో 190లీటర్ల అయిల్‌తోపాటు 60కేజిల కాఫర్‌వైరు, అదేవిదంగా ఎస్ఎస్ నెం16లోని 25కెవి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ 50లీటర్ల అయిల్‌తోపాటు 40కేజిల కాఫర్‌వైరును ఈనెల 13న రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని, సుమారు వీటి విలువ రూ.3లక్షల వరకు ఉంటుందని, ఈ విషయమై స్దానిక పోలీస్‌స్టేషన్లో పిర్యాదు చేసినట్లు తెలిపారు. కాగ దొంగతనానికి గురైన ట్రాన్స్‌ఫార్మర్లను స్దానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు, ట్రైనీ ఎస్సై శివరామకృష్ణలతోపాటు విద్యుత్ సిబ్బందితో కలిసి పరిశీలించినట్లు తెలిపారు.

## విద్యుత్ షాక్ తో ఆవు మృతి

*నెల్లికుదురు,మే 15, ప్రభాతవార్త*



మండలంలోని నైనాల గ్రామానికి చెందిన ఆకుల లింగయ్య కు చెందిన ఆవు ప్రమాదవశాత్తు తన వ్యవసాయ క్షేత్రంలో విద్యుత్ షాక్ కు గురై గురువారం ఉదయం మృతి చెందినట్లు రైతు లింగయ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం ఉదయం సపవట్ తండ సమీపంలో తన వ్యవసాయ క్షేత్రం వద్ద ఉదయం ఆవు మెత్త మేస్తుండగా ప్రమాదవశాత్తు 20 కె.వి ట్రాన్స్ఫార్మర్ కు తగిలి అక్కడికక్కడే మృతి చెందిందని బోరున విలపించారు. ఆవు విలువ 70వేల రూపాయలు ఉంటుందని, ప్రభుత్వ ఆదుకోవాలని రైతు కోరారు. సంఘటన స్థలానికి విద్యుత్ ఏఎల్ఎం ముస్తఫా,పి డబ్ల్యూ సందీప్ చేరుకొని మృతికి గల కారణాలను తెలుసుకున్నారు.

## మృత కుటుంబానికి పలువురి పరామర్శ

*ఇనుగుర్తి ప్రభాతవార్త మే 15*

మండలంలోని చిన్ననాగారం గ్రామంలో మాజీ ఎంపీపీ భైరు నర్సయ్య కుమారుడు భైరు శ్రీరాం ప్రసాద్ 38 ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా వారి దశదిన కర్మ వారి స్వగృహంలో గురువారం నిర్వహించారు కాగా గ్రామంలోని ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించి శ్రద్ధాంజలి ఘటించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధించారు ఈ కార్యక్రమంలో భైరు బాలయ్య, మల్లేశం, శ్రీనివాస్, బొమ్మెర వెంకన్న, రాంబాబు, పిసి సత్యనారాయణ, కొయ్యడి రామచంద్రు, కొయ్యడి యాకాంతం, కొయ్యడి శ్రీనివాస్, భైరు భద్రయ్య, చెడుపాక యాకూబ్, వెంకన్న, దర్గ స్వామి, రణధీర్ తదితరులు పాల్గొన్నారు



# శ్రీపుష్పయాగం...ద్వాదశ వాహన సేవ

## ముగిసిన వార్షిక బ్రహ్మోత్సవాలు
## ఆద్యంతం పట్టణంలో ఆధ్యాత్మికశోభ

*గూడూరు, మే 15, ప్రభాతవార్త*

వారం రోజుల పాటు పట్టణవాసులను ఆధ్యాత్మికశోభతో అలరించిన శ్రీ లక్ష్మీనారాయణస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల వేడుకలు బుధవారం అర్ధరాత్రితో ముగిసాయి. చివరి ఘట్టాలుగా ఆరోజు ఉదయం నుండి రాత్రి 2 గంటల వరకు నిర్వహించిన కార్యక్రమాల్లో భక్తులు భక్తి పారవశ్యంతో పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం వైశాఖ మాసంలో నిర్వహించే స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణలో భాగంగా ఈ సారి కూడా ఈనెల 8 నుండి ఈ ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఆలయ ప్రాంగణాన్ని రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించి అర్చకుల వేదమంత్రాలు ఊరంతా వినపడే విధంగా లౌడ్‌స్పీకర్లు ఏర్పాటు చేసారు. దీంతో వారం రోజుల పాటు మంత్రోచ్ఛరణల హోరుతో గూడూరు పవిత్ర పుణ్యక్షేత్రాన్ని తలపించింది. బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం దోపుసేవ, వసంతోత్సవం, చక్రస్నాన వేడుకలు నిర్వహించిన అనంతరం ఆరోజు రాత్రి శ్రీపుష్పయాగం పేరతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ద్వాదశారాధనలతో, ద్వాదశ ప్రదక్షిణలతో స్వామి వారిని వివిధ రీతుల్లో సేవించారు. బ్రహ్మోత్సవాల ప్రారంభసూచకంగా ఆలయ ధ్వజస్థంభానికి ఆవిష్కరించిన ధ్వజపటాన్ని తిరిగి ఉధ్వాసన చేసి వేడుకలకు ముగింపు పలికారు. ఆరోజు రాత్రి 2 గంటల వరకు ఈ వేడుకల తంతు కొనసాగింది. చివరగా ఆలయ స్థానాచార్యులు వేదాంతం వరదరాజా చార్యులు, ఆలయ పూజారి వేణుగోపాలచార్యులు, బ్రహ్మోత్సవాల ప్రక్రియను తమ వేద మంత్ర, తంత్రాలతో కన్నుల పండుగగా నిర్వహించిన ప్రత్యేక అర్చక బృందం అనంతశేషరాజనాచార్యులు, వంశీకృష్ణమాచార్యులు, గోపాలకృష్ణ మాచార్యులతో పాటు సేవల వాహకులు, దివిటీ బృందం, మంగళవాయిద్యాల బృందాల వారిని ఆలయ కమిటీ ప్రతినిధులు, సేవా సమితి సభ్యులు నగదు పురస్కారాలతో సత్కరించారు. బ్రహ్మోత్సవ వేడుకలు జరిగినన్ని రోజులు ఆలయ ప్రాంగణంలో నిత్య అన్న ప్రసాద వితరణను పలువురు భక్తుల ఆర్థికసాయంతో నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ కమిటీ చైర్మన్ ఏపూరు శ్యాంసుందర్‌రెడ్డి, అధ్యక్షులు నూనావత్ రమేష్‌నాయక్, కాల్సాని వేణుమాధవరెడ్డి, మేర్గు నరేష్‌లతో పాటు లక్ష్మీనారాయణసేవాసమితి సభ్యులు, హనుమాన్‌దీక్షా స్వాములు పూర్తి స్థాయిలో భాగస్వాములై ఎందరో భక్తుల పరోక్ష సహకారంతో విజయవంతం చేసారు.





## భూసారానికి అనుగుణంగా ఎరువులు వాడాలి

*గూడూరు, మే 15, ప్రభాతవార్త*

రైతులు తమ వ్యవసాయ భూములకు భూసార పరీక్షలు చేయించుకొని దానికి అనుగుణంగా ఎరువుల వాడకం చేపట్టాలని వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ వెంకన్న సూచించారు. మండలంలోని అయోధ్యాపురం గ్రామంలో గురువారం 'రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు' కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. తక్కువ యూరియా వాడడం వల్ల సాగు ఖర్చును తగ్గించుకోవచ్చన్నారు. నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో రైతులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు కొనుగోలుకు సంబంధించిన రశీదులను జాగ్రత్తగా భద్రపరచుకోవాలన్నారు. తద్వారా కష్టకాలంలో నష్టపరిహారం పొందే అవకాశం ఉంటుందన్నారు. కీటకశాస్త్ర విభాగం సైంటిస్టు డి వీరన్న మాట్లాడుతూ సాగునీటి పద్దతులు, పంట మార్పిడి వల్ల కలిగే ఉపయోగాలు, సుస్థిర వ్యవసాయం గురించి వివరించారు. చెట్లను పెంచడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవాలని సూచించారు. మండల వ్యవసాయాధికారి అబ్దుల్‌మాలిక్ మాట్లాడుతూ అవగాహన సదస్సులో శాస్త్రవేత్తలు వివరించిన అంశాలను పాటించి వ్యవసాయ సాగులో తగిన లాభాలు పొందాలని కోరారు. ఈ అవగాహన సదస్సులో ధనలక్ష్మి రైతు సహకార సంఘం అధ్యక్షుడు బీరం సురేందర్‌రెడ్డి, ఎఇఓ సుస్మిత, రైతులు గాదె ఆగారెడ్డి, పొగాకు వెంకన్న, మాదాసు రమేష్, యాకయ్య, శ్రీనివాస్‌రెడ్డి, రాంమోహన్‌రెడ్డి, వ్యవసాయ విద్యార్థినులు మౌనిక, జ్యోతి పాల్గొన్నారు.



## పోలీస్ చెక్‌పోస్టు ప్రారంభించిన సిఐ

*గూడూరు, మే 15, ప్రభాతవార్త*

బక్రీద్ పండుగ నేపథ్యంలో మండలంలోని భూపతిపేట వద్ద జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్టును గూడూరు సిఐ సూర్యప్రకాష్ గురువారం ప్రారంభించారు. ఆవుల అక్రమ రవాణాను నిరోధించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద పండుగ వరకు నిరంతర వాహన తనిఖీలు ఉంటాయని, ఎవరైనా ఆవులను అక్రమంగా తరలిస్తూ పట్టుపడితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని సిఐ అన్నారు. ద్విచక్రవాహనదారులు విధిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, త్రిబుల్ రైడింగ్ చేసిన, మద్యం సేవించి వాహనాలు నడిపినా సదరు వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. చెక్‌పోస్టు ప్రారంభ కార్యక్రమంలో ఎస్‌ఐ గిరిధర్‌రెడ్డి, పిఎస్‌ఐ కోటేశ్వర్‌రావు, హెచ్‌సి రాంధన్‌నాయక్, పిసిలు అప్పు, రాజేష్ పాల్గొన్నారు.




## ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే

*గూడూరు, మే 15, ప్రభాతవార్త*

మండలంలోని రాములుతండాలో ఇటీవల విద్యుద్ఘాతంతో మృతి చెందిన నూనావత్ వినోద కుటుంబానికి మంజూరైన రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కును మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ విద్యుత్ అధికారులతో కలిసి ఆమె కుటుంబ సభ్యులకు అందజేసారు. ఈమేరకు మహబూబాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యుద్ఘాతాలు, వడదెబ్బలతో మృతి చెందిన వారి కుటుంబాను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక పార్టీ నాయకులు పాల్గొన్నారు.







## దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలి

*కేసముద్రం, మే 15, ప్రభాతవార్త*

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 20న కార్మియ సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో మండలంలోని కార్మికులందరు పాల్గొని విజయవంతం చేయాలని ఎఐసిటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న కోరారు. మండలంలోని కాట్రపల్లి గ్రామంలో గురువారం అక్కడి హమాలీ కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా చేసి కార్మికుల హక్కులను కాలరాచే చర్యలకు కేంద్ర ప్రభుత్వం దిగిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వేటగాని శ్రీనివాస్, కలపాక వంశీ, జల్లే జాన్సన్, యాటగాని రాములు, గడ్డ నరసయ్య, పానుగంటి రాములు, అయినల శ్రీనివాస్, చాగంటి రాములు, కలపాక శ్రీను, మునుగోడు ఉపేందర్ పాల్గొన్నారు.




## అమృత్ పనుల పురోగతి యుఐడిఫ్ ప్రతిపాదనలపై వర్చువల్ సమావేశం

**మున్సిపల్ అధికారులు, అర్బన్ ప్లానర్ల తో సిడిఎంఎ జూమ్ సమావేశం**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

అమృత్ (అటల్ మిషన్ ఫర్ రిజువెనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్) పనుల పురోగతి యుఐడిఫ్ (అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్)ప్రతిపాదనలపై రాష్ట్ర వ్యాప్త మున్సిపల్ అధికారులు, అర్బన్ ప్లానర్ల తో సిడిఎంఎ డా.టి కే శ్రీదేవి గురువారం జూమ్ ద్వారా సమావేశం నిర్వహించారు. వర్చువల్ గా నిర్వహించిన సమావేశం లో బల్దియా ప్రధాన కార్యాల యం నుండి కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే హాజరయ్యారు.ఈ సందర్భం గా సి డి ఏం ఏ అమృత్ కింద ఎంపికైన నగరాల్లో ప్రాజెక్టుల పురోగతిని సమీక్షి ంచడంతో పాటు, తెలంగాణలో వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణాల్లో మౌలిక వసతులను బలోపేతం చేయడమే లక్ష ్యం అని యుఐడిఫ్ ద్వారా ప్రతిపాదించిన పనుల పురోగతిని సమీక్షి ంచారు.నగరాల ఆభివృద్ధి కి చర్యలు చేపట్టడం వాటిని విజయవంతంగా అమలు కావడానికి సమన్వయపూరిత ప్రణాళిక, సమయానుకూల నిర్వహణ మరియు పారదర్శకత కీలకమని రాష్ట్రం లోని పట్టణాల రూపాంతర లక్ష్యాల సాధనలో భాగస్వాములంతా కలిసికట్టుగా సమన్వయం తో పనిచేయాలని సి డి ఏం ఏ సూచించారు. ఈ సమావేశం లో ఇంచార్జి ఎస్ ఈ శ్రీనివాస్ ఈ ఈ మాధవి లత ఐ టి మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లాలోని కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అధ్యక్షతన ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలపై సంబంధిత అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మే 2025 ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు (థియరీ) ఈనెల 22 నుంచి 28వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి ఏడాది పరీక్షలు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు అని, రెండో ఏడాది పరీక్షలు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరగనున్నాయన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 10పరీక్ష కేంద్రాల్లో 2383మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 1560 రెండవ సంవత్సరం విద్యార్థులతో కలిపి మొత్తం 3943మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారని వెల్లడించారు. ఈ మేరకు 10మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 10మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, ఒక అదనపు చీఫ్ సూపరింటెండెంటు, ఒక కస్టోడియన్, ఒక ఫ్లయింగ్ స్క్వాడ్‌ను నియమించామన్నారు. నిర్దేశించిన మూడు మార్గాల ద్వారా ప్రశ్నపత్రాలను ఆయా పరీక్ష కేంద్రాలకు పటిష్ట భద్రత నడుమ చేరవేయాలన్నారు. ఆయా పరీక్షా కేంద్రాల్లో నిఘా నేత్రాలను (సీసీ కెమెరాలు) సరిచూసుకోవాలన్నారు. విద్యార్థులు ఆయా పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా అధిక సంఖ్యలో బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. ఆరోగ్య సిబ్బంది సరిపడా ఔషధ నిల్వలతో కేంద్రాల వద్ద అందుబాటులో ఉండాలన్నారు. అలాగే ద్వారా హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. అదే విధంగా దివ్యాంగ విద్యార్థులకు స్క్రైబ్ సౌకర్యాన్ని కల్పించాలని, అందుకు సంబంధించిన పత్రాలను సమర్పించాలని, ప్రతి కేంద్రంలో ర్యాంప్ వసతి, తదితర మౌలిక సదుపాయాలను సమకూర్చాలని సూచించారు. విద్యార్థులు ఏమైనా సందేహాలు ఉంటే టెలీ మానస్ టోల్ ఫ్రీ నంబర్ 14416లో సంప్రదించాలని, తమ సమస్యలను నివృత్తి చేసుకోవాలని కోరారు. ఈ సమన్వయ సమావేశంలో డీఐఈఓ జితేందర్ రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి రవీందర్, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తారాస్థాయికి చేరిన కాంగ్రెస్‌లో విభేధాలు

**- ముదిరిన పాత, కొత్త వర్గాల పంచాయతీ**

**- మండలకాంగ్రెస్ అధ్యక్షపదవికోసం వినతులు..?**

**- 18మంది మేర అధ్యక్షపదవికోసం డీసీసీకి వినతులు..!**



*బచ్చన్నపేట, మే 15 ప్రభాతవార్త :*
కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు తారస్థాయికి చేరుకున్నాయి. జనగామ నియోజకవర్గంలోని బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ మరోమారు ప్రజల సాక్షిగా నిట్టనిలువునా రెండు వర్గాలుగా చీలిపోయింది. కాంగ్రెస్ అధిష్ఠానం ఎంత సర్దిచెబుతున్నప్పటికీ ఇక్కడ మాత్రం మాదంటే మాది అనే మాదిరిగా వర్గపోరు బయటపడుతోంది. జనగామ నియోజకవర్గం బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్ష పదవి కోసం పలు గ్రామాలకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు జిల్లా అధిష్ఠానం మేరకు వినతులు అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకుల నుంచి వస్తున్న సమాచారం మేరకు, కాంగ్రెస్ పార్టీలో 2017కు ముందు పార్టీలు మారకుండా కష్టపడి పనిచేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులకు మండల పార్టీ పదవి అర్హులుగా ఎంపిక చేస్తాం అనడంతో పలు గ్రామాల నుండి 18మంది మేరకు అదిష్టానంకు దరఖాస్తులు చేసుకున్నట్లు తెలుస్తోంది. పార్టీలో బీసీలకే ప్రాధాన్యత ఇవ్వాలని కొందరు కోరగా, ఏ కులమైనా మండల పార్టీ అధ్యక్ష పదవికి, అందరి ఆమోదంతో అర్హులు అయితే చాలని సీనియర్ నాయకులు భావిస్తున్నారు.. మండల పార్టీ నిర్ణయం తదుపరి గ్రామ శాఖ అధ్యక్ష పదవులు ఆయా గ్రామాల నుండి వస్తున్న దరఖాస్తుల మేరకు మార్పులు జరగతాయని తెలుస్తోంది...

# దాడికి ప్రతి దాడి సరి అయింది కాదు

**-అనవసరమైన సంఘటనలలో పాల్గొని కేసుల పాలు కావద్దు**

**-నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి**



*నల్లబెల్లి, మే 15, ప్రభాతవార్త*
దాడికి ప్రతి దాడి సరియైనది కాదని ఆ దాడి బాధితులకు పోలీస్ శాఖ ద్వారా చట్టపరంగా న్యాయం జరుగుతుందని నర్సంపేట ఏసీపీ మూడుచెక్కలపల్లి గ్రామస్తులకు చట్టాలపై అవగాహన కల్పించారు. మండలంలోని మూడుచెక్కలపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన హత్య సంఘటనపై నిందితులను అరెస్టు చేసి రిమాండ్కు పంపిన విషయం తెలిసిందే. హత్య జరిగిన సంఘటనలో మృతి చెందిన మృతుని బంధువులు హత్యకు పాల్పడిన వ్యక్తుల మధ్య గొడవలు జరుగుతుండడంతో దీనిపై విషయం తెలుసుకున్న ఏసీపీ మూడుచెక్కలపల్లి గ్రామానికి చేరుకొని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దాడులు చేసిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసి తగు న్యాయం, రక్షణ పొందాలే తప్ప దాడికి ప్రతి దాడి చేస్తే ముందుగా దాడికి పాల్పడిన వారితోపాటు తర్వాత దాడికి పాల్పడిన వారిపై సైతం కఠినంగా వ్యవహరించడంతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. అనవసరమైన సంఘటనలలో తల దూర్చి ఉజ్వల భవిష్యత్తును పాడు చేసుకోకూడదని ఆయన గ్రామస్తులకు సూచించారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతటి వారి పైన కఠిన చర్యలు తీసుకోక తప్పదని ఆయన పేర్కొన్నారు. అనంతరం గ్రామస్తులకు చట్టాలపై అవగాహన కల్పించారు.

**నల్లబెల్లి ఠాణాలో ఏసిపి ఆకస్మిక తనిఖీ.......**

నల్లబెల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్(ఠాణా)ను నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా రికార్డులను పరిశీలించి మండలానికి సంబంధించిన సరిహద్దులను తదితర అంశాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్తవ్య నిర్వహణలో సమాజంలోని పోలీసులు ప్రజలకు స్నేహితులని వారికి రక్షణ కల్పించడంతోపాటు అందుబాటులో ఉండడం మన బాధ్యత అని ఆయన గుర్తు చేశారు. పెండింగ్ కేసులకు సంబంధించిన ఫైళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు. వీరి వెంట స్థానిక ఎస్సై వి.గోవర్ధన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రామప్పలో హెరిటేజ్ వాక్ సక్సెస్ కావడంతో కళ్ళలో నిప్పులు పోసుకుంటున్నారు

**నిస్సిగ్గుగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు**

**పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క**

*ములుగు, మే 15, ప్రభాతవార్త :*



యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం వద్ద హెరిటేజ్ వాక్ సక్సెస్ కావడంతో బిఆర్ఎస్ నేతలు కళ్ళలో నిప్పులు పోసుకుంటున్నారని, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఇండియాకు ట్రంప్ వచ్చినప్పుడు తోక పట్టుకొని తిరిగిన నాయకులు ఎలాంటి సంప్రదాయాలు పాటించారు అందరికీ తెలుసు అని, గిరిజన సంప్రదాయంలో గుల్లలోకి కాళ్లు కడుగుకొని వెళ్లడం సంప్రదాయమని అదే రామప్పలో పాటించారని, అందులో ఒక అమ్మాయి ఈవెంట్ మేనేజ్మెంట్ అమ్మాయి కాళ్లకు నీళ్ల పోసిందని దానిని పట్టుకుని తెలంగాణ ప్రభుత్వం చేసిందని బదనాం చేస్తున్నారని, ఆమె తెలిపారు. టిఆర్ఎస్ నాయకులు నిస్సిగ్గుగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. కవితమ్మ కాళ్ల దగ్గర కలెక్టను కూర్చోబెట్టినప్పుడు కేసీఆర్ కలెక్టర్లతో కాళ్లు మొక్కించుకున్నప్పుడు మీకు గుర్తు రాలేదా, దానికి వ్యతిరేకంగానే కదా ప్రజలు మిమ్మల్ని ప్రక్కన పెట్టారని అన్నారు. ఆత్మగౌరవం గురించి మాట్లాడే అర్హత మీకు లేదని తెలంగాణ పేరుని పార్టీ పేరులో నుంచి తీసేశారు కదా, సబితా ఇంద్రారెడ్డి ములుగు మీద పచ్చి అబద్ధాలు చెబుతున్నారని సీతక్క పేర్కొన్నారు.

# మాధవానంద సరస్వతి చేతుల మీదుగా పుష్కర స్నానం ప్రారంభం

**-మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు**

**దంపతుల స్నానం, ప్రత్యేక పూజలు,**

*కాళేశ్వరం, మే 15, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం త్రివేణి సంగమంలో గణపతి పూజతో సరస్వతి పుష్కరాలు ప్రారంభం అయ్యాయి. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు దంపతులు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి శాసనసభ్యుల గండ్ర సత్యనారాయణ రావు, హైకోర్టు న్యాయమూర్తి సూరపల్లి నందలు తెల్లవారుజామున 5.44 నిమిషాలకు శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి చేతుల మీదుగా పుష్కర స్నానం ఆచరించారు.

